రసరమ్యంగా భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన



ఉత్తరా సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కుమారి కె. ఆర్. భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్రం ప్రదర్శన ఆదివారం రాత్రి రవీంద్రభారతి లో రసరమ్యంగా ప్రదర్శించారు. పేజ 12 లో

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

మయూరి నృత్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా 'శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు'




శ్రీమయూరి నృత్యాలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో "భావయేమి గోపాలం" - శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో వైభవంగా నిర్వహించారు. పేజ 12 లో

సంపుటి:01 | సంచిక:14 | సోమవారం ,ఆగస్టు 24 2026 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | పేజీలు:12 | వెల.రూ. 10.00

## అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలనుకునే వారు భారత్‌కు



రావాలి

- నేషనల్ స్పేస్ డే సందర్భంగా స్పేస్ స్టార్టప్ సీఈఓలు ప్రధాని భేటీ
- ప్రాజెక్టుల వివరాలను మోదీకి వివరించిన పలువురు సీఈఓలు
- స్పేస్‌స్టార్టప్ సీఈఓలను ప్రశంసించిన ప్రధాని
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఢిల్లి : అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలనుకునే వారు

## డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్ సభను

# ఇంకా కొనసాగిస్తున్నారా?'

## 'డీలిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం అమిత్

- అమిత్ 2/3 మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా?'
- లోక్ సభ ప్రొరోగేషన్ ఆలస్యం వెనుక దురుద్దేశాలు ఉన్నాయా?
- కేంద్రంపై జైరాం రమేశ్ ధ్వజం



ఢిల్లి : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసినప్పటికీ, లోక్ సభను అధికారికంగా ముగించడంలో (ప్రొరోగేషన్ ) జరుగుతున్న అసాధారణ జాప్యంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆదివారం మోదీ సర్కార్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ద్వారా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లును ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా? మిగతా..2లో

## ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా

# మారగల సత్తా భారత్ కు ఉంది

- బెంగాల్‌లో రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు రాజ్‌నాథ్ శంకుస్థాపన
- జీఆర్ఎస్ ఈకి మూడు, యంత్ర ఇండియాకు రెండు ప్రాజెక్టులు
- కొత్త ప్రాజెక్టులతో ఉద్యోగాలు, ఎంఎస్ ఎంఈలకు అవకాశాలు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్



ఢిల్లి : ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్ కు ఉందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. నౌకా నిర్మాణ రంగంలో ఏర్పడిన అవకాశాలను భారత్ అందిపుచ్చుకోవాలని అన్నారు. బెంగాల్ లోని కోల్‌కతా నుంచి గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ ఈ), యంత్ర ఇండియా లిమిటెడ్ విస్తరణకు సంబంధించిన రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆదివారం మిగతా..2లో

## నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం.. అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం



- నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు..
- నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం.. అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం: మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్, ఆగస్టు 23: జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే తపనతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాకు ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చామని, ఇప్పటికే తరగతులు ప్రారంభ మయ్యాయని తెలిపారు. లింబాద్రి గుట్టపై గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల

## అమెరికా పర్యటన రద్దు.. అండగా నిలిచిన ఖర్గేకు

# సీఎం రేవంత్ కృతజ్ఞతలు

- కేంద్రం అనుమతి నిరాకరించడంతో అమెరికా పర్యటన రద్దు
- లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సీఎం
- ఈ అంశంలో మద్దతిచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రాజకీయ కారణాలతోనే పర్యటనను అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపణ
- హైదరాబాద్ చేరుకున్నాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని ప్రకటన



హైదరాబాద్: తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం 'రాజకీయ కారణాలతో' అనుమతి నిరాకరించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ క్లిష్ట సమయంలో తనకు బలమైన మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. లండన్‌లో తాను చేపట్టాల్సిన అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినందున, తొలుత అనుకున్న ప్రకారం బోస్టన్‌కు వెళ్లకుండానే తన పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "గడిచిన మూడు రోజులుగా లండన్‌లో నాకు లభించిన మద్దతుకు

## సమ్మె వద్దు.. సమస్యలు

# పరిష్కరిస్తాం

### ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మంత్రి పొన్నం భరోసా

- నేటి అర్ధరాత్రి నుంచి తలపెట్టిన బంద్‌ను విరమించాలని ఆటో డ్రైవర్లకు మంత్రి పొన్నం విజ్ఞప్తి
- ఛార్జీల సవరణపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడి
- పాత ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలు కొంటే ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తామన్న మంత్రి



హైదరాబాద్: ఇవాళ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన నిరవధిక బంద్‌ను విరమించుకోవాలని ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మెల ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలతోనే సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వారు చర్చలకు సహకరించాలని కోరారు. హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు

## టర్కీ నుంచి భారీగా ఆయుధాలు.. పాక్ ఏదో పెద్ద స్కెచ్ వేస్తోందా?



అంతర్గతంగా ఉన్న సమస్యల్ని పక్కదారి పట్టించేందుకు భారత్‌పై యుద్ధం చేయాలని భావిస్తుందా. డ్రోన్ సంబంధిత పరికరాలు, ఇతర సైనిక సామాగ్రి తరలించి ఉండొచ్చని నివేదికలు సూచిస్తున్నాయి.

ఢిల్లి : పాకిస్తాన్ ఏదో భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్గతంగా ఉన్న సమస్యల్ని పక్కదారి పట్టించేందుకు భారత్‌పై యుద్ధం చేయాలని భావిస్తుందా.? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ టర్కీ నుంచి భారీగా ఆయుధాలు దిగుమతి చేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్‌లో కీలక వైమానిక స్థావరమైన నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌కు టర్కీ సైనిక విమానాల మిగతా..2లో

## ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం



ఆరోగ్యశ్రీ బకాయిలు, సిబ్బందికి జీతాలు చెల్లించడంలో వైఫల్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు.

ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష అని సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు.

హైదరాబాద్: ఆరోగ్యశ్రీ సిబ్బంది ఆవేదన వింటే గుండె కలిచి వేస్తోందని హరీశ్‌రావు అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ, ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిధులు విడుదల కాకపోవడంతో ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి 18 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. నెలల తరబడి జీతాలు లేకుండా సిబ్బంది ఎలా బతకాలి? వారి కుటుంబాల పరిస్థితి ఏమిటి? మిగతా..2లో

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 8 గంటలే!



- తిరుమలలో సాధారణ రద్దీ
- 22 కంపార్ట్‌మెంట్లలో వేచి చూస్తున్న భక్తులు
- శనివారం శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.67 కోట్లు
- నిన్న స్వామివారిని దర్శించుకున్న 84 వేల మంది భక్తులు

తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ గణనీయంగా తగ్గింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

# ఉత్తరాంధ్రకు వర్ష సూచన

- ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ వెల్లడి
- పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- విజయనగరం, మన్యంతోపాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ

## ప్రభుత్వ పాఠశాలలపై

## కూటమిది అబద్ధాల ప్రచారం



- కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు
- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ
- తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి

మొదటి పేజీ తరువాయి

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 8 గంటలే!

సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి కేవలం 8 గంటల సమయం పడుతోంది. ప్రస్తుతం 22 కంపార్ట్‌మెంట్‌లలో మాత్రమే భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉండటంతో కొండపై రద్దీ సాధారణ స్థితికి చేరుకుంది. నిన్న శనివారం (ఆగస్టు 22) శ్రీవారిని దర్శించుకున్న భక్తుల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. నిన్న ఒక్కరోజే మొత్తం 84,873 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 36,286 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం శ్రీవారి హుండీ ద్వారా రూ. 3.67 కోట్ల కానుకలు లభించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, టీటీడీ 4.38 లక్షల లడ్డూ ప్రసాదాలను విక్రయించగా, 2.42 లక్షల మందికి అన్నప్రసాదం అందించింది. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 3,523 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ పేర్కొంది.

## టర్కీ నుంచి భారీగా ఆయుధాలు.. పాక్ ఏదో పెద్ద స్కెచ్ వేస్తోందా?

రాకపోకలు పెరిగినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా సీ-130 హెర్క్యులెస్ విమానాలు రావల్పిండిలోని నూర్ ఖాన్, కరాచీలోని మసూర్ వైమానిక స్థావరాలకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆగస్టు 19 నుంచి 21 వరకు టర్కీకి చెందిన జ-130 విమానాలు పాకిస్తాన్‌కు వచ్చి వెళ్లాయి. దీనిని భారత నిఘా వర్గాలు అసాధారణ పరిణామంగా గుర్తించింది. ఈ విమానాల ద్వారా పాకిస్తాన్ డ్రోన్లు, డ్రోన్ సంబంధిత పరికరాలు, ఇతర సైనిక సామాగ్రి తరలించి ఉండొచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇదే కాకుండా చైనా నుంచి కూడా భారీగా ఆయుధాల దిగుమతి జరుగుతోందని తెలుస్తోంది. ముఖ్యంగా పాకిస్తాన్ నా సిరీస్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ పొందిందనే వాదన కూడా ఉంది. అయితే, ఈ ఆయుధాలు లేదా డ్రోన్ల సరఫరాపై పాకిస్తాన్ లేదా టర్కీ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. అయితే, టర్కీ డ్రోన్లపై పాక్ ఎప్పటి నుంచో ఆసక్తి చూపిస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ టర్కీ డ్రోన్లను భారత్‌పై వాడింది. వీటన్నింటిని భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఇప్పటికే బైరక్టర్ టీబీ2 డ్రోన్లు పాక్ వద్ద ఉన్నాయి. గతంలో భారత్ తో సైనిక ఘర్షణ సమయంలో టర్కీ తన డ్రోన్ ఆపరేటర్లను కూడా పాకిస్తాన్‌లో మోహరించింది. ప్రస్తుతం పాక్ తన మానవరహిత వైమానిక సామర్థ్యాలను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఎక్కువసేపు గాల్లో ఉండగల డ్రోన్లు, లాయిటరింగ్ మ్యునిషన్ వంటి వ్యవస్థల్ని సమకూర్చుకుంటోంది.

## అమెరికా పర్యటన రద్దు.. అండగా నిలిచిన ఖర్గేకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు

ఎంతో సంతోషంగా ఉంది. ఈ అంశంలో నాకు మద్దతుగా నిలిచిన పార్టీకి, నాయకులకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత సంబంధిత అన్ని విషయాలపై మాట్లాడతాను" అని రేవంత్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

### కేంద్రం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం

అంతకుముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రులు చేసే పర్యటనలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. కేంద్రం పక్షపాత వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. "కేంద్రానికి నచ్చిన వారికి అనుమతులు ఇవ్వడం, ఇతరులకు నిరాకరించడం సరైంది కాదు. అమెరికాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్నారైలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారిని కలిసి తమ రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టాలని, పెట్టుబడులు తీసుకురావాలని ముఖ్యమంత్రులు ఆహ్వానిస్తారు. ఈ పర్యటనల ద్వారా వచ్చే పెట్టుబడులు కేవలం రాష్ట్రానికే కాక, దేశానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అలాంటి కీలకమైన పర్యటనను అడ్డుకోవడం ద్వారా కేంద్రం దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోంది" అని ఖర్గే వ్యాఖ్యానించారు. లండన్ నుంచి రేవంత్ రెడ్డి నేరుగా హైదరాబాద్‌కు రానుండటంతో, ఆయన తిరిగి వచ్చాక ఈ వివాదంపై ఏ విధంగా స్పందిస్తారనేది రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ ఘటన కాంగ్రెస్, బీజేపీ మధ్య మరో రాజకీయ ఘర్షణకు దారితీసింది.

## నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం.. అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం

హైదరాబాద్ తరహాలో నిజామాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మాస్టర్ ప్లాన్ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించామని తెలిపారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సహకార సంఘాల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు కల్పిస్తున్నామని చెప్పారు. బీజేపీ నేతలు నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయలేకపోయారని, ఇప్పుడు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్మూర్‌లో పామాయిల్ పరిశ్రమ రాబోతోందని, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ రాష్ట్రంలోనే మేటి జిల్లాగా నిలుస్తోందని అన్నారు. జిల్లా అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం

పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు, కుటుంబ ఖర్చులు ఎలా భరించాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రతి నెల 1వ తేదీకే వేతనాలు చెల్లిస్తాం అని హామీ ఇచ్చారు. మరి మీ సమాధానం ఏంటని నిలదీశారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులకీ 2023 నవంబర్ నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ నిధులు ఒక రూపాయి కూడా ఎందుకు విడుదల కాలేదని తెలిపారు. దాదాపు 24 కోట్లు ఆరోగ్యశ్రీ నిధులు పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఆసుపత్రుల నిర్వహణ, రోగుల సంరక్షణ, మందులు, వైద్య పరికరాలపై ప్రభావం పడ్డది, సేవలు అందడంలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇదే సమయంలో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు కూడా నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోతే వైద్యులు, నర్సింగ్ సిబ్బంది జీతాలు, మందులు, పరికరాల కొనుగోళ్లు, ఆసుపత్రి నిర్వహణపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు. ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని గొప్పగా ప్రకటించారు. కానీ అది ప్రకటనలకే పరిమితమయ్యిందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కవరేజీ పెంచామని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. మరోవైపు రోజురోజుకూ ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. బకాయిలు పేరుకుపోతూ, ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించడమే ఆసుపత్రులకు భారంగా మారితే.. చివరకు నష్టపోయేది ఎవరు? పేద రోగులే కదా అని ప్రశ్నించారు. పేద ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆరోగ్యశ్రీకి నిధుల కొరత ఎందుకు వచ్చిందని అడిగారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల మధ్య ఎలాంటి తేడా చూపకుండా, సీనియారిటీ, ఫస్ట్ కమ్-ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించిన ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.1,400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జతాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే కుట్రలు ఆపాలని.. పేదల ప్రాణాధారమైన ఆరోగ్యశ్రీని కాపాడాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు..

## పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు- కీలక బిల్లు ఆమోదం కోసమేనా?

**ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడిన ఉభయ సభలు**

**పది రోజులు గడిచినా జారీ కాని ప్రోరోగ్ ఉత్తర్వులు**

**మహిళా రిజర్వేషన్ అమలుకు కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు చర్చ**

పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయిదాపడి 10రోజులు దాటినా వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించలేదు.లో క్‌సభ, రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడి పది రోజులు గడిచినా, ఇప్పటివరకు సమావేశాల ప్రోరోగ్‌పై అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రపతి ఇంకా ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఇలా చేయడం వెనక కేంద్ర ప్రభుత్వ వ్యూహం ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు మరోసారి ఊపందుకున్నాయి. పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా కావడం, 'ప్రోరోగ్' కావడం రెండూ వేర్వేరు. సభలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటారు. అయితే రాష్ట్రపతి అధికారికంగా సమావేశాన్ని ముగిస్తూ ప్రకటన జారీ చేసినప్పుడే ప్రోరోగేషన్ పూర్తవుతుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో పార్లమెంట్ సమావేశాలను పిలుస్తారు, ముగిస్తారు. సాధారణంగా ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రోరోగేషన్ జరుగుతుంది. ఉదాహరణకు ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 18న ముగియగా, ఏప్రిల్ 20న ప్రోరోగేషన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం

మొదటి పేజీ తరువాయి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. 'మనబడి నాడు-నేడు' కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం - ఉత్తరాంధ్రకు వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

అటు వర్షాల కోసం మార్కాపురం జిల్లాలో స్థానికులు వినూత్న పూజలు నిర్వహించారు. ఉత్తరాంధ్రపై అల్పపీడన ప్రభావం : బంగాల్ - బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ తాజా బులెటిన్‌లో తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావరణం చల్లబడనుంది. ఆకాశం మేఘావృతమై పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వానలు పడతాయని అధికారులు అంచనా వేశారు. అలాగే శ్రీకాకుళం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు పోలవరం పరిసర ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. యంత్రాంగానికి మంత్రి ఆదేశాలు : వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంత్రి వంగలపూడి అనిత అధికారులను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రలో వర్షాలు పడుతున్నందున జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తీరప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించాలన్నారు. ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మత్స్యశాఖ, విపత్తుల నిర్వహణ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కోసం 101 బిందెలతో జలాభిషేకం : ఒకవైపు అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వానలు సమృద్ధిగా పడాలని రైతులు,



ప్రజలు వినూత్న పూజలు చేస్తున్నారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలం పిల్లికుంట తండాలో గ్రామస్థులు ప్రత్యేక భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ స్థానిక పోలేరమ్మ, గంగమ్మ తల్లులకు బిందెలతో నీళ్లు పోసి జలాభిషేకం చేశారు. ముఖ్యంగా గంగమ్మ తల్లికి 101 బిందెల నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాన దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. పాడిపంటలు వృద్ధి చెంది, ప్రతి ఒక్కరూ సిరిసంపదలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గ్రామస్థులు మొక్కుకున్నారు.

## సమ్మె వద్దు.. సమస్యలు పరిష్కరిస్తాం: ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మంత్రి పొన్నం భరోసా

మొదటి పేజీ తరువాయి



ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన ఛార్జీల సవరణపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో 2015 నుంచి ఆటో ఛార్జీలు పెరగలేదన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ఛార్జీల పెంపుపై అధ్యయనం చేసేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రవాణా శాఖ అధికారులతో పాటు ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులకు కూడా స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఆటో కార్మికుల కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కేబినెట్ ఇప్పటికే నిర్ణయం తీసుకుందని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ బోర్డు కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా మార్గదర్శకాలను త్వరలోనే ఖరారు చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎంత సీరియస్‌గా తీసుకుని పరిష్కరించామో, అదే రీతిలో ఆటో కార్మికుల సమస్యలనూ పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్ల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసే డ్రైవర్లకు ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అలాగే, పాత వాహనాలను గ్రీన్ ఎనర్జీలోకి మార్చుకునేందుకు (రెట్రోఫిట్టింగ్) త్వరలోనే ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఆటో, క్యాబ్ డ్రైవర్లు తమ బంద్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, ప్రభుత్వంతో చర్చలకు ముందుకు రావాలని పొన్నం ప్రభాకర్ మరోసారి కోరారు.

## ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్ కు ఉంది: రాజ్ నాథ్ సింగ్

మొదటి పేజీ తరువాయి

ఆయన వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ప్రపంచ నౌకా నిర్మాణ రంగంలో ప్రస్తుతం ఒక రకమైన ఖాళీ ఏర్పడుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ అవకాశాన్ని భారత్ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచ షిప్‌బిల్డింగ్ హబ్‌గా మారగలదని అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టులు దోహదం చేస్తాయని చెప్పారు. దేశీయంగా యుద్ధ నౌకల తయారీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు విదేశాలపై ఆధారపడటాన్ని మరింత తగ్గించేందుకు ఇవి ఉపయోగపడతాయని వివరించారు. పరిశ్రమలకు కొత్త ఊపు బంగాల్ లో పారిశ్రామిక రంగంలో కొత్త మార్పు కనిపిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గతంలో రాష్ట్రం నుంచి పరిశ్రమల మూసివేతలు, లాకౌట్ల వార్తలు ఎక్కువగా వచ్చేవని, ఇప్పుడు కొత్త ప్రాజెక్టుల ప్రారంభ వార్తలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త పెట్టుబడులతో పరిశ్రమలకు ఊతం లభించడంతో పాటు భారీగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (మీవీజుం) రక్షణ ఉత్పత్తి రంగంలో భాగస్వాములు కావడానికి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.

'స్వావలంబనకు ఇవి కీలక అడుగులు'

దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో రక్షణ రంగానికి కీలక స్థానం ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించిన సప్తధార అభివృద్ధి మార్గాల్లో రక్షణ రంగం కూడా ఒకటని గుర్తుచేశారు. దేశ రక్షణ అవసరాలను సాధ్యమైనంత వరకు దేశీయంగానే తీర్చాలన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థల మౌలిక వసతులను బలోపేతం చేయడం కీలకమని పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు కేవలం నేటి అవసరాల కోసం కాదని, భవిష్యత్తు కోసమని అన్నారు. సుమారు రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని, భారత్ నిర్మాణంలో ఇవి కీలక అడుగులని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

800కు పైగా నౌకల నిర్మాణం

జీఆర్ ఎస్ ఈ పనితీరును రక్షణ మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ ఇప్పటివరకు 800కు పైగా నౌకలను నిర్మించిందని తెలిపారు. అధునాతన సముద్ర నౌకల తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచుతూ, విదేశీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో జీఆర్ ఎస్ ఈ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇక్కడే ఏఎన్ ఎస్ ద్రోణగిరి వంటి యుద్ధ నౌకలు నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్న జీఆర్ ఎస్ ఈకి నవరత్న హోదా దక్కడం అభినందనీయమన్నారు. రక్షణ పరిశ్రమలో యంత్ర ఇండియా లిమిటెడ్ కూడా కీలక భాగస్వామిగా ఎదుగుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2021 అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి సంస్థ ఆర్థిక, నియంత్రణ పరంగా మంచి పనితీరును కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఐదు ప్రాజెక్టుల్లో మూడు జీఆర్ ఎస్ ఈకి సంబంధించినవి కాగా, మరో రెండు యంత్ర ఇండియా లిమిటెడ్‌కు చెందినవి. నౌకా నిర్మాణం, యుద్ధ నౌకల మరమ్మతులు, ఆధునికీకరణ వంటి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు జీఆర్ ఎస్ ఈ చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టుతో జీఆర్ ఎస్ ఈ రెండు చిన్న షిప్‌యార్డుల కోసం లీజు ఒప్పందాలు కుదుర్చుకుంది. హుగ్లీ నదికి ఇరువైపులా ఈ షిప్‌యార్డులు ఏర్పాటు కానున్నాయి. వీటితో పాటు రైచక్ ప్రాంతంలో నదీ తీరాన ఉన్న 32 ఎకరాల స్థలాన్ని కూడా జీఆర్ ఎస్ ఈ తన కార్యకలాపాల విస్తరణకు వినియోగించుకోనుంది. దీంతో యుద్ధ నౌకల నిర్మాణం, రీఫిట్ సామర్థ్యాలు మరింత పెరగనున్నాయి.

డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్ సభను ఇంకా కొనసాగిస్తున్నారా?'- మోదీ సర్కార్ పై జైరాం రమేశ్ విమర్శలు

అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. 'సాధారణంగా లోక్ సభ నిరవధికంగా వాయిదా (అడ్జర్న్‌మెంట్ సైన్ డై) పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే సభను అధికారికంగా ముగిస్తూ (ప్రోరోగేషన్) ఉత్తర్వులు వస్తాయి. కొన్ని సందర్భాల్లో వాయిదా పడిన రోజే ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుంది. ఈ లోక్ సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 10 రోజులు గడుస్తున్నా, సభ ముగింపుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. గతంలో 2015 వర్షాకాల సమావేశాల ముగింపునకు 28 రోజులు, 2021లో 20 రోజులు పట్టిన మాట వాస్తవమే. కానీ అప్పట్లో దీని వెనుక ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యూహాలు లేవు. మరి ఇప్పుడు జరుగుతున్న ఈ అసాధారణ ఆలస్యానికి కారణం ఏమిటి? ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా? అందుకు కావాల్సిన 2/3 వంతు మెజారిటీ కోసం వెతుకుతున్నారా?"

– జైరాం రమేశ్ , కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

మహిళా రిజర్వేషన్ తో ముడి! మహిళా రిజర్వేషన్ తో ముడిపడి ఉన్న ఈ డీలిమిటేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు, అంతకు ముందు జరిగిన బడ్జెట్ సమావేశాల్లో వీగిపోయింది. వాస్తవానికి ఈ బిల్లు ద్వారా లోక్ సభ స్థానాల సంఖ్యలను 850 వరకు పెంచాలని కేంద్రం భావించింది. కానీ 2/3 మెజారిటీ లేకపోవడంతో ఆ బిల్లుకు ఆమోదం లభించలేదు. అందుకే ఆ బిల్లును ఈసారి లోక్ సభలో ప్రవేశపెట్టేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును పార్లమెంట్ ముందుకు మళ్లీ ఎప్పుడు తీసుకువస్తామనే దానిపై ప్రభుత్వం ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితిని ఖరారు చేయలేదని పేర్కొన్నారు. "మేము ఈ డీలిమిటేషన్ బిల్లును తీసుకువస్తామని ఎప్పుడు చెప్పాం? అయితే మీడియాలో కొన్ని ఊహాగానాలు వచ్చిన మాట వాస్తవం. దీనిని ఎప్పుడు తీసుకురావాలనేది మా అధినాయకత్వం పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాతే నిర్ణయిస్తుంది" అని స్పష్టం చేశారు. కాగా, కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు ఈ డీలిమిటేషన్ బిల్లును మహిళా రిజర్వేషన్లతో ముడిపెడుతున్నాయి. లోక్ సభలో ప్రస్తుతం ఉన్న స్థానాల పరిమితిలోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (యూబీటీ) లాంటి పార్టీల నుంచి ఎంపీలను, బీజేపీ తన అక్కున చేర్చుకుని డీలిమిటేషన్ బిల్లును ఎలాగైనా ఆమోదింపజేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నాయి.

మోదీ సర్కార్ ప్లాన్ ఇదేనా?

కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంటుంది. గతంలో కూడా ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్రం ప్రయత్నాలు

## అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలనుకునే వారు భారత్‌కు రావాలి

మొదటి పేజీ తరువాయి

స్పేస్ స్టార్టప్ సీఈఓలు ప్రధానితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాము చేపట్టనున్న ప్రాజెక్టుల వివరాలను పలువురు సీఈఓలు మోదీకి వివరించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, అంతరిక్ష రంగంలోకి ప్రవేశించి ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించారని స్పేస్‌స్టార్టప్ సీఈఓలను ప్రశంసించారు. స్పేస్ టెక్నాలజీతో ప్రజా సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని వారికి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మోదీ వెల్లడించారు. అంతరిక్ష రంగంలో పనిచేస్తున్న 20 స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో ప్రధాని మోదీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు అవకాశాలు, సాంకేతికత వినియోగంపై చర్చలు జరిపారు. ఈ భేటీకి సంబంధించిన వీడియోను మోదీ తమ ఎక్స్ పోస్టులో పంచుకున్నారు. ఎప్పటిలాగే, భారత్ అంతరిక్ష ప్రయాణంపై స్టార్టప్‌ల అభిప్రాయాలు, ఆశావహ దృక్పథం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

### భరోసా కల్పించడమే మా లక్ష్యం

అంతరిక్ష రంగం వంటి కొత్త విభాగంలో అడుగుపెట్టిన స్టార్టప్ వ్యవస్థాపకులను మోదీ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో స్థిరత్వం ఎంతో ముఖ్యమని, దీనివల్ల రిస్క్ తీసుకునే వ్యాపారవేత్తలకు పూర్తి భరోసా లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. తమ తప్పిదాల వల్ల ఏదైనా సమస్య వస్తే అది వేరే విషయమని, కానీ ప్రభుత్వ విధానాల మార్పులతో మధ్యలో వదిలివేయరనే నమ్మకం ఉండాలని తెలిపారు. రిస్క్ తీసుకునే వారికి భరోసా కల్పించే వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

### రిస్క్ తీసుకుంటేనే మనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానం

మరోవైపు, అంతరిక్ష రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను భారత్ ఆకర్షించగలదని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ రంగంలో భవిష్యత్తును నిర్మించుకోవాలనుకునే ప్రపంచ నిపుణులు భారత్‌కు వచ్చేలా ఒక ప్రత్యేకమైన వాతావరణాన్ని సృష్టించాలని చెప్పారు. రిస్క్ తీసుకుంటేనే మనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోగలమని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం విషయంలో భారత్‌కు ఎలాంటి కొరత లేదని, ఖర్చుల పరంగా కూడా భారత్ పోటీదారుగా ఉందని అన్నారు.

### 'ప్రజల జీవితాలను ఎలా సులభతరం చేయవచ్చో ఆలోచించాలి'

ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో స్టార్టప్ లకు మోదీ పలు కీలక సూచనలు చేశారు. అంతరిక్ష సంస్థలు కేవలం ఉపగ్రహాలు, ప్రయోగాలకే పరిమితం కాకుండా తమ సాంకేతికతతో ప్రజల జీవితాలను ఎలా సులభతరం చేయవచ్చో ఆలోచించాలని అన్నారు. అలాగే, వ్యవసాయ రంగంలో పనిచేసే స్పేస్ టెక్నాలజీ సంస్థలు

# ఆలయ పునః నిర్మాణానికి విరాళం



ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026

నిత్య కళ్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణానికి ఒక భక్తుడు విరాళం అందించారు. ఆదివారం విరాళం అందించిన దాత దూబా మాధవ కృష్ణ దంపతులు కాకినాడ రూ.1,0,8000/- (1 లక్ష 8 వేలు)
విరాళం ఆలయ చైర్మన్ కి అందజేశారు.స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు వారి పర్యవేక్షణలో జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మాణానికి విరాళాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. గర్భాలయ, అంతరాలయ, నంది మండపం సంబంధించి నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. రూ.లక్ష లేదా ఆపై విరాళం అందించే దాత పేరు శిలాఫలకం పై వేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆన్ లైన్ లో విరాళం అందించిన దాతలకు రశీదు తోపాటు ఆకర్షణీయమైన అభినందన పత్రం వాట్సాప్ కి పంపడం జరుగుతుందన్నారు.ఈసందర్భంగా దాతను ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ అభినందించారు.

# తాతారావు కుటుంబానికి అండగా ఉంటాం : మాజీ ఎమ్మెల్యే పొన్నాడ



ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026

కాట్రేనికోన మండలం బలుసుతిప్ప గ్రామానికి చెందిన మత్స్యకారుడు సంగాని తాతారావు ఈ నెల 3వ తేదీన ఓడలరేవు నుంచి వేటకు బయలుదేరిన పడవ ఇప్పటికీ ఆచూకీ లభిం చకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఈ విషాద పరిస్థితుల్లో కాకినాడలోని వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి పరామర్శించిన ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్,రాష్ట్ర పార్టీ ప్రచార విభాగ కార్యదర్శి వల్లభుని దొరబాబు సంగాని తాతారావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తాతారావు తో పాటు పడవలో ఉన్న మిగిలిన మత్స్యకారులు క్షేమంగా తిరిగిరావాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నాంఅన్నారు.వారి కుటుంబాలకు ఈ క్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరం అండగా నిలుస్తామని వారి కుటుంబసభ్యులకు ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మరియు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ భరోసానివ్వడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ తో పాటు మోకా మధు, మల్లాడి ఆదినారాయణ, తిరుమని సత్తిబాబు, తోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి చెస్‌తో విద్యార్థుల్లో ఆలోచనా శక్తి అభివృద్ధి






ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026

విద్యార్థుల్లో చిన్నతనం నుంచే ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు చెస్ ఆట ఎంతగానో దోహదపడుతుందని లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో, రాయల్ చెస్ అకాడమీ సహకారంతో నిర్వహించిన డిస్ట్రిక్ట్ చెస్ ఓపెన్ టోర్నమెంట్ను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ బాల్యదశ నుంచే చెస్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, తార్కిక ఆలోచన, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయని తెలిపారు. పోటీల నిర్వహణకు సహకరిస్తున్న చెస్ అకాడమీ డైరెక్టర్ లీలా కృష్ణను అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఆరు రౌండ్లుగా వివిధ కేటగిరీల్లో పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా లీలా కృష్ణను జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి కృష్ణమూర్తి, కార్యదర్శి విజ్జపు నూకాజీ, కోశాధికారి పెరుమళ్ల రాజు, ప్రాజెక్ట్ చైర్మన్ ఎంవీఆర్ మోహన్‌కుమార్, కో-ప్రాజెక్ట్ చైర్మన్ కొమ్మిశెట్టి కుమార్, సీనియర్ సభ్యులు జీవీఎల్ జగన్నాథరావు, రీజియన్ చైర్మన్ రామ సుబ్రహ్మణ్యం, పులవర్తి కుమార్, పులవర్తి సీతారామమూర్తి, డి దీక్షితుల గోపాలరావు, నిహారిక, విశాక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం ఇటువంటి చెస్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని తల్లిదండ్రులు లయన్స్ క్లబ్ నిర్వాహకులను అభినందించారు.

# గౌడ సంక్షేమ సేవా సంఘం కార్యాలయ ప్రారంభోత్సవం : ఎమ్మెల్యే దాట్ల

ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026



ముమ్మిడివరం మహిపాల చెరువు వద్ద గౌడ సంక్షేమ సేవా సంఘం నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సేవా సంఘం వారు స్వంతంగా నిర్మించుకున్న నూతన కార్యాలయాన్ని సందర్శించి, సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ గౌడ సంక్షేమ సేవా సంఘం సమాజ సేవకు మరింత ప్రాధాన్యతనిస్తూ పేదలకు, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు, సభ్యులు, నాయకులు మరియు గౌడ సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.

# డి.పైడిపాల గ్రామ సమస్యలపై జనతా వారధి





ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026

డి.పైడిపాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు, కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి చిలుకూరి రాంకుమార్ గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం, తాము నివసిస్తున్న భూమిపై హక్కులు లేకపోవడం, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ కార్డులు లేకపోవడం, పాఠశాలలో పిల్లలు నేలపై కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి, గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను తిరిగి తీసుకెళ్లడం వంటి సమస్యలను వివరించారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చిలుకూరి రాంకుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు లవుడు శ్రీను, బీజేవైఎం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌చార్జి చిట్రా పాపారావు, మనేల్తి రమణ, యామల దొర, ఏసుబాబు, అప్పలరాజు, బీజేపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కోతపేటలో వైభవంగా బోనాల ఉత్సవాలు

ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026



హైదరాబాద్ నగరంలోని కోతపేట పరిధిలోని న్యూ మారుతీనగర్ -- సత్యనగర్ ప్రాంతంలో ఆదివారం బోనాలఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ తులసీదాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో బోనాల పండుగను నిరంతరాయంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం ఉదయం ప్రారంభమైన ఈ బోనాల ఉత్సవాలకు న్యూ మారుతీనగర్, సత్యనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా అనేక మంది భక్తులు తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, నెత్తిపై బోనాలను ఎత్తుకొని, డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, తమ కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.

పూలతో,రంగురంగుల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దిన అమ్మవారి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తుల రద్దీతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం అనేక మంది భక్తులు ఆమె ఆశీస్సులు పొంది సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ తులసీదాస్ గౌడ్ గారి సేవలను స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. గత 25 సంవత్సరాలుగా బోనాల ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలులేకుండా నిర్వహిస్తూ ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కేవలం బోనాల పండుగల నిర్వహణకే పరిమితం కాకుండా, న్యూ మారుతీనగర్, సత్యనగర్ ప్రాంతాల్లో ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యారని స్థానికులు తెలిపారు.

శ్రీ తులసీదాస్ గౌడ్ గారు సామాజిక, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తూ తనదైన గుర్తింపు పొందారు. ముఖ్యంగా మారుతి షటిల్ క్రీడా కార్యక్రమానికి నిర్వాహకుడిగా వ్యవహరిస్తూ ప్రతి సంవత్సరం షటిల్ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో, వారికి ప్రోత్సాహం అందించడంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ ఏడాది బోనాల ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవ విజయానికి తమవంతు సహకారం అందించారు. పండుగ సందర్భంగా అందరికీ తగిన ఏర్పాట్లు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ సుధీర్ రెడ్డి గారు మరియు మాజీ కార్పొరేటర్ లువిచ్చెడి గారు బోనాల పండుగ సందర్భంగా న్యూ మారుతీనగర్, సత్యనగర్ ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను గత పాతికేళ్లుగా నిరంతరాయంగా నిర్వహిస్తూ న్యూ మారుతీనగర్ -- సత్యనగర్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన శ్రీ తులసీదాస్ గౌడ్ గారి సేవలను స్థానికులు ఈ సందర్భంగా కొనియాడారు.

అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రాంతం సుఖశాంతులతో, అభివృద్ధితో ముందుకు సాగాలని భక్తులు ప్రార్థించారు.

అమ్మవారి ఆశీస్సులతో కోతపేట బోనాల ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచాయి.

# మంత్రి కొండా సురేఖకు నోటీసులిస్తే ఊరుకోం -- బీసీ నేతల అల్టిమేటం

ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026



మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేస్తే ఊరుకునేది లేదని పలువురు బీసీ నాయకులు హెచ్చరించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీసీ నాయకులపై, ముఖ్యంగా బీసీ వర్గాలకుప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావడం, వివరణలు కోరడం లేదా నోటీసులు ఇవ్వడం వంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని వారు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

మంత్రి కొండా సురేఖకు సంబంధించిన రాజకీయ పరిణామాలుప్రస్తుతంతెలంగాణలోచర్చనీయాంశంగా మారాయి. ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకున్నా, దానిని వ్యక్తిగత అంశంగా కాకుండా బీసీ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా చూస్తామని కొందరు బీసీ నేతలు పేర్కొంటున్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు కలిగి ఉన్నారని, ఆ అభిప్రాయాలపై రాజకీయంగా స్పందించాలి కానీ నోటీసులు, చర్యల ద్వారా ఒత్తిడి చేయడం సరికాదని వారు అంటున్నారు.బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం పెరుగుతున్న సమయంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడంసహజంగానేచర్చకుదారితీస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో బీసీల ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం వంటి అంశాలు ఎప్పటికప్పుడు ప్రధానంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోబీసీ నాయకుల ఐక్యతకు సంబంధించిన వ్యాఖ్యలుమరింతప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**“నోటీసులతో భయపెట్టలేరు”**

బీసీ నేతల ప్రధాన వాదన ఇదేనని తెలుస్తోంది. ప్రజల సమస్యలపై మాట్లాడే నాయకులకు నోటీసులు ఇవ్వడం ద్వారా వారి గొంతును అణచివేయలేరని వారు అంటున్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, ఒక నాయకుడి వ్యాఖ్యలు నచ్చకపోతే రాజకీయంగా సమాధానం చెప్పాలని, చట్టపరమైన ప్రక్రియ అవసరమైన సందర్భాల్లో మాత్రమే దాన్ని అనుసరించాలని సూచిస్తున్నారు.

మంత్రి కొండా సురేఖకు నోటీసులు ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమిస్తామని కొందరు నేతలు హెచ్చరిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నారన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది.

**బీసీ ఆత్మగౌరవం ప్రధాన అంశం**

తెలంగాణలో బీసీ జనాభా గణనీయంగా ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ బీసీ వర్గాల మద్దతును కోరుతున్నాయి. బీసీలకు రాజకీయ పదవుల్లో, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో, స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ కూడా కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో బీసీ వర్గాలకు చెందిన ముఖ్య నాయకురాలిపై చర్యలు తీసుకుంటే అది రాజకీయంగా పెద్ద వివాదానికి దారితీసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ప్రతి అంశాన్ని కుల, వర్గ కోణంలో చూడకుండా చట్టం, ప్రజాస్వామ్య విలువలు, వ్యక్తిగతబాధ్యతల పరంగా కూడా పరిశీలించాల్సిన అవసరంఉందనిమరోవర్గం అభిప్రాయపడుతోంది. ప్రజాప్రతినిధులైనా, సాధారణ పౌరులైనా చట్టానికి లోబడే వ్యవహరించాల్సి ఉంటుందని వారు గుర్తుచేస్తున్నారు.

**రాజకీయంగా వేడెక్కుతున్న వాతావరణం**

మంత్రి కొండా సురేఖకు నోటీసుల అంశం నిజంగా ముందుకు వస్తే తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి పెరిగే అవకాశం ఉంది. బీసీ నాయకులు ఏకతాటిపైకి వస్తారా? ప్రతిపక్షాలు ఈ అంశాన్ని ఎలా ఉపయోగించుకుంటాయి? ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉన్నట్లే, ఆ వ్యాఖ్యలపై చట్టబద్ధమైన అభ్యంతరం వ్యక్తం చేసే హక్కు కూడా ఉంటుంది. అయితే సమస్యలు మరింత ముదరకుండా రాజకీయ చర్చల ద్వారా పరిష్కారం కనుగొనడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మొత్తానికి మంత్రి కొండా సురేఖకు నోటీసుల అంశం బీసీ నాయకుల మధ్య ఆగ్రహాన్ని రేకెత్తిస్తే, అది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన వివాదంగా కాకుండా బీసీల రాజకీయ ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం వంటి విస్తృత అంశాలపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఈ పరిణామం ఎటువైపు మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# అర్ధరాత్రి నుంచి క్యాబ్‌లు, ఆటోలు, పాఠశాల బస్సుల బంద్

ట్రైన్ నెట్ న్యూస్ -- 23 ఆగస్టు 2026



నేటి అర్ధరాత్రి నుంచి క్యాబ్‌లు, ఆటోలు, పాఠశాల బస్సుల సేవలు నిలిచిపోనున్నట్లు ఆయా వాహన సంఘాలు ప్రకటించడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, నగరంలో ప్రజా రవాణాపై ఆధారపడే సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.వాహనదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందని సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, బీమా, పన్నులు, మరమ్మతుల వ్యయం రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ తమ ఆదాయానికి అనుగుణంగా రేట్లు పెరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనం నడిపిన తర్వాత చేతికి మిగిలే ఆదాయం చాలా తక్కువగా ఉంటోందని, కుటుంబ పోషణ కూడా కష్టంగా మారుతోందని చెబుతున్నారు.

క్యాబ్ డ్రైవర్లు కూడా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బంద్‌కు సిద్ధమయ్యారు. ప్రయాణికుల నుంచి వసూలు చేసే చార్జీలలో పెద్ద మొత్తాన్ని నిర్వహణ ఖర్చులకే వెచ్చించాల్సి వస్తోందని వారు అంటున్నారు. రుణాలపై వాహనాలు కొనుగోలు చేసిన డ్రైవర్ల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉందని పేర్కొంటున్నారు. ఆటో డ్రైవర్లు కూడా దీర్ఘకాలంగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా కనీస చార్జీలు నిర్ణయించాలి, వాహనదారులపై అనవసరమైన భారం తగ్గించాలి, తమకు సామాజిక భద్రత కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

మరోవైపు పాఠశాల బస్సుల సేవలు నిలిచిపోతే తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లడం, తిరిగి ఇంటికి తీసుకురావడం కోసం తల్లిదండ్రులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. చిన్నారుల విషయంలో భద్రత కూడా ముఖ్యమైన అంశంగా మారనుంది.

బంద్ కారణంగా ఉదయం వేళల్లో రహదారులపై ప్రత్యామ్నాయ రవాణా కోసం భారీగా డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. అత్యవసర ప్రయాణాలు ఉన్నవారు అందుబాటులో ఉన్న ఇతర ప్రజా రవాణా మార్గాలను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.

ప్రభుత్వం వెంటనే సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. వాహనదారుల సమస్యలు నిజమైనవైతే వాటిని పరిష్కరించడం ఎంత అవసరమో, అదే సమయంలో బంద్ కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను అందుబాటులో ఉంచడం కూడా ప్రభుత్వ బాధ్యత. ప్రజా రవాణా వ్యవస్థ సజావుగా కొనసాగాలంటే ప్రభుత్వం, వాహన యజమానులు, డ్రైవర్లు, పాఠశాల యాజమాన్యాలు, ప్రయాణికుల మధ్య సమన్వయం అవసరం. చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొని బంద్‌ను విరమింపజేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో నేటి అర్ధరాత్రి నుంచి ప్రారంభమయ్యే బంద్ ఎంతకాలం కొనసాగుతుంది, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది, ప్రజలకు ఎలాంటి ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# మేడిశెట్టి బాబీ ఆధ్వర్యంలో జనసేన కార్యాలయానికి శంకుస్థాపన

ట్రైన్ నెట్ న్యూస్ -- 23 ఆగస్టు 2026



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కత్తిపూడిలో జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో మేడిశెట్టి బాబీ ఆధ్వర్యంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.జనసైనికులు,పార్టీ నాయకులకు కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.అలాగే జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మండలాల వారీగా పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్,తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,శంఖవరం మండల జనసేన అధ్యక్షుడు గాబు సుభాష్,ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి,ఆత్మ కమిటీ సభ్యుడు మాగాపు వీరబాబు,ఏలేశ్వరం మండల జనసేన కార్యదర్శి గంగిరెడ్ల మణికంఠ,జనసేన నాయకులు తోకల కిరణ్,సైతిని సాయి,శీరం శ్రీను,ధర్మవరం నాని,పోసిన శ్రీను,కీర్తి కుమార్,పిల్లి దుర్గ,కండిపిల్లి ప్రవీణ్,కొయ్యా శ్రీను,గౌతు బుజ్జి,గాబు కృష్ణార్జున,గపూర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజ్జూర్ అభివృద్ధికి బాటలు వేస్తున్న సర్పంచ్ అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డి

**భారీ మెజార్టీతో విజయం..**
**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**
**- ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో పలు అభివృద్ధి పనులు**
**- సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి**

ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026

బైంసా మండలం బిజ్జూర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. 2025 సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 785 మంది ఓటర్లకు గాను 584 ఓట్లు సాధించి భారీ మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికైన ఆమె.. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. గతంలో 2019 నుంచి 2024 వరకు బిజ్జూర్ గ్రామానికి ఎంపీటీసీగా పనిచేసిన అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డికి గ్రామ సమస్యలపై అవగాహన ఉండటంతో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చి పనులను చేపట్టారు.

**మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట**

గ్రామంలో రూ.33 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టగా.. రూ.10 లక్షలతో వీఓ బిల్డింగ్, మరో రూ.10 లక్షలతో వీఓ షెడ్, రూ.30 లక్షలతో అగ్రికల్చర్‌గోదాం, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ










భవనం, రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అదేవిధంగా పాడైన విద్యుత్ స్తంభాలను మార్చించడం, శేషన్న వాటికకు పానది రోడ్డు ఏర్పాటు చేయడం వంటి పనులు కూడా చేపట్టారు.

**ఇళ్లు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి విడతలో 10 ఇళ్లు, రెండో విడతలో 6 ఇళ్లు గ్రామానికి మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేయించారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పింఛన్ల కోసం దరఖాస్తులను సేకరించి అర్హులను గుర్తించి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నారు. మహిళా సంఘాలకు రుణాలు అందేలా కూడా సహకరిస్తున్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ..**

గ్రామంలోని పారిశుద్ధ్యం, దేవాలయాలు, విద్య, రహదారులు, హరితహారం వంటి అంశాలపై సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రామ సర్పంచ్ అల్మా లక్ష్మీ వెంకట్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఉపసర్పంచ్ ఆనందరావు పటేల్‌తో పాటు పాలకవర్గ సభ్యులు సహకరిస్తున్నారు. గ్రామ పెద్దలు బి.సాయి రెడ్డి, రామారెడ్డి, దేవిదాస్ పటేల్, బద్దం వెంకట్‌రెడ్డి తదితరులు గ్రామాభివృద్ధికి సర్పంచ్ చేస్తున్న కృషిని అభినందిస్తున్నారు. సర్పంచ్ భర్త వెంకట్‌రెడ్డితో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# అభివృద్ధి కొరకై కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు రాయికల్, పట్టణ మండల అభివృద్ధి ఎందుకు కనిపించడం లేదు?"







ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పర్యటనలు భాగంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

భూపతిపూర్ నుండి వీరాపూర్ 4 కిలోమీటర్ల వరకు 2023లో రోడ్డు పనులకు రెండు కోట్ల 80 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేయగా అప్పుడు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న సంజయ్ కుమార్ చే శిలాఫలకం వేయబడిందని అన్నారు.

ప్రజలకు రవాణా సౌకర్యం ఇబ్బందులు గురికాకూడదని కెసిఆర్ హయాంలో రెండు కోట్ల 80 లక్షలనిధులు మంజూరు చేశారని అన్నారు.

మూడు సంవత్సరాలు పూర్తయిన కూడా పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడి లాగా అన్నట్టే ఉన్నదని అన్నారు.

ప్రజల అభివృద్ధి కోసం పార్టీలు మారిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఈ రోడ్డు అభివృద్ధి పనులు కాదా అని ప్రశ్నించారు...?

గతంలో శంకుస్థాపన చేసిన పనులు ప్రభుత్వాలు మారినా కూడా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఆ పనులను కొనసాగించడం ఆ ప్రభుత్వం యొక్క బాధ్యత అని అన్నారు.

ఇది పార్టీల ప్రభుత్వం కాదని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య ప్రభుత్వం అని అన్నారు.

ప్రభుత్వంతో అభివృద్ధి పనుల కోసం చేరి రేవంత్ రెడ్డి తో ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి రాయికల్ పట్టణం మరియు మండలం మీ అభివృద్ధి జాబితాలు **లేదా....? అని ప్రశ్నించారు**

నిన్న జగిత్యాల పర్యటనకు విచ్చేసిన రోడ్డు భవనాల మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనుల అభివృద్ధి చేయాలన్న కనీస జ్ఞానం కూడా లేదా అని అన్నారు.

రాయికల్ పట్టణంలో దాదాపుగా 60 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్ణంగా ఉండి నిరుపయోగంగా ఉంటే అవి ఎందుకు ఎమ్మెల్యే కి కనబడడం లేదు అని అన్నారు. 60 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి దాదాపు పది సంవత్సరాలు అయిందని, ఎందుకు పనులు పూర్తిగా చేయలేకపోతున్నారని అన్నారు.

మీ కాంట్రాక్ట్ పనులు, కమిషన్ల కోసం కాకుండా ఇతర కాంట్రాక్టర్ల బిల్లులు కూడా ఇప్పించాలని అన్నారు. మైతాపూర్ గ్రామశీలో లెవెల్ బ్రిడ్జి కి కూడా బి ఆర్ ఎస్ హయంలో దాదాపు కోటి రూపాయలు వెచ్చించడం జరిగిందని, ఆ పనులు కూడా అసంపూర్తిగానే ఉన్నాయని అన్నారు.

రాయికల్ టు రామోజీపేట బ్రిడ్జి పనులు కూడా అసంపూర్తిగానే ఉన్నాయని అన్నారు.మూటపల్లి నుండి కొత్తపేట బ్రిడ్జి 50 లక్షల కేటాయించడం జరిగింది ఆ పనులు కూడా అసంపూర్తిగానే ఉన్నాయని,మోర పెల్లి నుండి సింగర్ రావు పేట లో లెవెల్ బ్రిడ్జి కి కేసీఆర్ 50 లక్షల కేటాయించడం జరిగిందని ఈ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ఎమ్మెల్యే ని ప్రశ్నించారు.అభివృద్ధి అని పార్టీ మారిన ఎమ్మెల్యే కి రాయికల్ ప్రజలు అంటే ఎందుకు అంత అక్కసు అని అన్నారు.మీ అభివృద్ధి కోసమా లేదా ప్రజల అభివృద్ధి కోసం పార్టీ మారారా అని ప్రశ్నించారు

బి ఆర్ ఎస్ హయంలో మంజూరు చేయబడ్డ 15 కోట్ల రూపాయలు రాయికల్ మున్సిపల్ పట్టణంలో ఉండగా ఆ పనులు ఎందుకు చేయించడం లేదని అన్నారు.రెవెన్యూ మినిస్టర్ గా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీరు రెవెన్యూ నింపుకోవడం కాదు ప్రజల రెవెన్యూ పెంచాలని అన్నారు. రేవంత్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి భూదందాల కోసమే 22 నిషేధిత జాబితాలో పేద ప్రజల భూములు చేర్చరాని అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచి పేదలకు పెంచాలి అనే నినాదాన్ని కేసీఆర్ అమలు చేస్తే మీరు దాన్ని స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించాలని అన్నారు.

జగిత్యాల పట్టణంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా 4500 డబ్బులు బెడ్ రూమ్ లు ఇచ్చిన ఘనత కేసిఆర్ కి చెందుతుందని అన్నారు.

కెసిఆర్ మార్క్ చెడిపేయాలని ఆలోచన తప్ప వారు చేసింది ఏమి లేదని అక్కడికి వచ్చి ప్రజలను ఆందోళన గురి చేశారు అని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అంటున్నారు అని అన్నారు.

కొత్తగా ఏర్పడిన రాయికల్ మున్సిపాలిటీ మరియు అతి పెద్ద రాయికల్ మండలం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే ఎందుకు చెప్పలేదు అని అన్నారు.

ప్రజలకు అవసరమయ్యే ఆర్డీవో కార్యాలయాన్ని పట్టణంలో శంకుస్థాపన చేయక ఎమ్మెల్యే గారి ఇంటిదగ్గర ఎందుకు చేశారని అన్నారు.

సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి పోతారంలో సాగు నీరు తాగునీరుగ్గాని చాలా ఇబ్బందులకు గురవుతుందని ఇవేమీ ఎమ్మెల్యే కి కనబడడం లేదా అని అన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తి చేసినప్పుడే అభివృద్ధి కోసం మారిన అంటున్న ఎమ్మెల్యే ని ప్రజలు నమ్ముతారని అన్నారు.

కెసిఆర్ గారి హయాంలో చేసిన పనులే తప్ప ఈ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క పనిచేయలేదు అని అన్నారు.

జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షుడు బర్కాం మల్లేష్ ఏలిగేటి అనిల్ మాజీ ఏఎంసీ చైర్మన్ మరంపెల్లి రాణి సాయి కుమార్ కౌన్సిలర్ రాకేష్ నాయక్ నాయకులు రామతి రావు గంగారెడ్డి రాంప్రసాద్ మైపాల్ తదితరులు ఉన్నారు

# తల్లికి వందనం' దరఖాస్తుకు మరో అవకాశం: అర్హులందరికీ వర్తింపు

ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు మరో సువర్ణావకాశం లభించింది. రాష్ట్రంలో మొదటి తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులతో పాటు, గతంలో వివిధ సాంకేతిక కారణాల వల్ల నగదు అందని అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించారు. గతంలో ఈ పథకం కింద కోట్లాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చగా, ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి, అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి పూర్తిగా ఈ నిధులను అందించనున్నారు.

ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామని చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయి




లో నిబంధనల పేరుతో కొందరికి కోత విధించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేవలం ఓట్ల కోసం హామీలు ఇవ్వడం కాకుండా, అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి నిధులు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ నెల ఆగస్టు 30వ తేదీన 'తల్లికి వందనం' నిధులను ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. అర్హత ఉన్న ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ. 13 వేల చొప్పున నగదు జమ చేసేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఇప్పటివరకు ఈ పథకానికి అర్హత ఉండి కూడా దరఖాస్తు చేసుకోని వారు లేదా తమ వివరాలను సరిగ్గా అప్‌డేట్ చేసుకోని వారు ఆగస్టు 25వ తేదీలోగా సమీప గ్రామ లేదా వార్డు సచివాలయాన్ని సంప్రదించాలని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. బ్యాంకు వివరాలు, ఆధార్ అనుసంధానం వంటి ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల హామీల అమలులో మరింత పారదర్శకత ఉంటేనే ప్రభుత్వాలకు ప్రజల మద్దతు లభిస్తుందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# డీఎస్సీ చర్చకు రా: జగన్‌కు లోకేష్ మరోసారి సవాల్



ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026

అమరావతి కేంద్రంగా రాజకీయ నాయకులు చేస్తున్న స్వార్థ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ప్రజా సంక్షేమం గురించి మాట్లాడాల్సిన నాయకులు, రాజకీయ కక్షలు మరియు వ్యక్తిగత స్వార్థంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. అధికారంలో ఉన్నామని విర్రవీగుతూ ప్రతిపక్షాలపై, కిందిస్థాయి నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం? ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించుకోవడంపై ప్రజల నుంచి నిలదీతలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా నాయకులు తమ బుద్ధి మార్చుకోకపోతే, ప్రజలే తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయి. అధికార పార్టీ అని లేదు, ప్రతిపక్షం అని లేదు... ప్రజల దృష్టిలో అందరూ ఒక్కటే!

ఇదే కోవలో, మాజీ సీఎం జగన్ డీఎస్సీ నియామకాలపై చర్చకు రావాలని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. చంద్రబాబు అయినా, జగన్ అయినా సరే... మీలో ఎవరికి దమ్మున్నా సరే చర్చకు రావాలి తప్పేముంది? ప్రతిపక్ష హోదా ఉన్నా లేకపోయినా, ప్రజా సమస్యలపై పోరాడితేనే ప్రజల్లో నిజమైన నాయకుడిగా, హీరోగా నిలబడగలరు. కేవలం మాటల యుద్ధాలు మాని, నిజంగా దమ్ముంటే నేరుగా చర్చకు రావాలని లోకేష్ జగన్‌ను డిమాండ్ చేశారు.డీఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య తేడా తెలియని వ్యక్తి ఇదెల్లా సీఎంగా ఎలా పనిచేశారని ఆయన ఎద్దేవా చేశారు. ఇదెళ్లలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయని జగన్.. తమ ప్రభుత్వం పారదర్శకంగా భర్తీ చేసిన 16 వేల ఉద్యోగాలపై దుష్ప్రచారం చేస్తున్నారని లోకేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయాలు మాని, ప్రజా సమస్యలపై నిజాయితీగా స్పందించకపోతే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నారు.

# రాజకీయ కక్షలతోనే మాజీ సర్పంచ్ ఇంట కూల్చివేత: ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026



అమరావతి కేంద్రంగా రాజకీయ నాయకులు చేస్తున్న స్వార్థ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ప్రజా సంక్షేమం గురించి మాట్లాడాల్సిన నాయకులు, రాజకీయ కక్షలు మరియు వ్యక్తిగత స్వార్థంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. అధికారంలో ఉన్నామని విర్రవీగుతూ ప్రతిపక్షాలపై, కిందిస్థాయి నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం? ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించుకోవడంపై ప్రజల నుంచి నిలదీతలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా నాయకులు తమ బుద్ధి మార్చుకోకపోతే, ప్రజలే తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయి. అధికార పార్టీ అని లేదు, ప్రతిపక్షం అని లేదు... ప్రజల దృష్టిలో అందరూ ఒక్కటే!

ఇదే కోవలో పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో రాజకీయ కక్షసాధింపు చర్యలు తారాస్థాయికి చేరాయని ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్షలతోనే ఒక మాజీ సర్పంచ్ ఇంటిని అక్రమంగా కూల్చివేశారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెల్లవారుజామున ఇంట్లో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఉంటారనే కనీస మానవత్వం లేకపోయినా, అధికార బలంతో బుల్డోజర్లతో ఇల్లు కూల్చివేయడం అత్యంత దుర్మార్గమని ఆమె ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే మరియు ఇతర అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకే అధికారులు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా ప్రవర్తించడం చట్టవిరుద్ధమని, ఇది ముమ్మాటికీ నేరమని కల్పలతారెడ్డి స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్:

## ఏడుగురు వాహనాల స్వాధీనం



ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026

అంతర్జిల్లాల పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగలను మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.

తెనాలికి చెందిన బుడుగుల పార్థసారథి, సారా ల రవికుమార్‌లు నిరంతరం వాహనాల దొంగతనాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

నిందితుల నుంచి మంగళగిరి, గుంటూరు, బాపట్ల, తిరుపతి ప్రాంతాలలో చోరీకి గురైన మొత్తం 7 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా తెనాలి రూరల్ జగ్గడిగుంటపాలెంలో జరిగిన ఒక ఇంటి దొంగతనంలోనూ వీరికి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసులు మరింత నిఘా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శ్మశానవాటిక ఆక్రమణపై రెవెన్యూ అధికారుల చర్య: బోర్డు ఏర్పాటు

ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026



పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పరిధిలోని శావళాపురం మండలం పిచ్చుకలపాలెం గ్రామంలో శ్మశానవాటిక స్థలం అన్యాక్రాంతం కావడంపై రెవెన్యూ యంత్రాంగం వేగంగా స్పందించింది. గ్రామంలోని సర్వే నంబర్ 280-2 పరిధిలో గల 299 సెంట్ల మాదిగల శ్మశానవాటిక భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని అక్రమంగా పంటలు సాగు చేస్తున్నారంటూ స్థానిక దళితులు, ప్రజా సంఘాల నాయకులు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

బాధితుల విజ్ఞప్తి మేరకు స్పందించిన రెవెన్యూ అధికారులు వెంటనే రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. శ్మశానవాటిక సరిహద్దులను స్పష్టంగా గుర్తించి చుట్టూ బౌండరీలు ఏర్పాటు చేశారు. ఈ స్థలంలో ఇకపై ఎలాంటి ఆక్రమణలకు తావులేదని హెచ్చరిస్తూ అధికారికంగా బోర్డును సైతం ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ మరియు శ్మశానవాటిక భూములను ఆక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మరోసారి బరితెగించిన టీడీపీ నేతలు: వైసీపీ



ట్రై నెట్ న్యూస్, 23 ఆగస్టు 2026

గుంటూరులో టీడీపీ నేతల తీరుపై వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగరంలో అధికార పార్టీ నేతలు మరోసారి బరితెగించి అరాచకాలకు పాల్పడుతున్నారంటూ వైసీపీ ఓ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది.

గుంటూరులోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ ప్రాంతంలో పిల్లర్లు పగలకొట్టేందుకు మాజీ కార్పొరేటర్ ఎల్లావుల అశోక్ తో పాటు ఆయన అనుచరులు యత్నించారు. ఈ అక్రమ చర్యను అక్కడే విధుల్లో ఉన్న ఆర్టీసీ కానిస్టేబుల్ రాఘవ అడ్డుకునే ప్రయత్నం చేయగా, సదరు నేతలు ఆయనపైనే భౌతిక దాడికి దిగారు. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి చేయడమే కాకుండా, తిరిగి తమపైనే పోలీసులకు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని వైసీపీ తన ట్వీట్‌లో తీవ్రస్థాయిలో మండిపడింది.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ,ఆగస్టు ,24, 2026
www.trinetnews.com

# వద్త్య తుల్స్య నాయక్ మృతి బాధాకరం

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**
**- కేతావత్ భీల్యా నాయక్.**

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

డిండి మండలం లోని సింగరాజు పల్లి గ్రామపంచాయతీ సింగరాజు పల్లి తండా కి చెందిన వద్త్య తుల్స్య నాయక్ మృతి చాలా బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు.
తుల్స్య నాయక్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అదేవిధంగా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు కోరారు
ఆయన వెంట వద్త్య లాలూ నాయక్, వద్త్య శ్రీను సర్పంచ్ లక్ష్మి పతి , సర్పంచ్ కిషన్ నాయక్ , కేతావత్ హరిలాల్ నాయక్ ,సైదులు గోరంట్ల, జంగయ్య , లాల్ సింగ్ ,



మాజీ ఉప సర్పంచ్ ధనలక్ష్మి , నర్యా నాయక్, రాజు నాయక్,నేనావత్ నాగార్జున,లక్ పతి. తదితరులు ఉన్నారు

# ఒడ్డె లింగాపూర్ లో ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర-శ్రీరామ పాదయాత్ర.

## జాతీయస్థాయి అవార్డు గ్రహీత చెరుకు మహేశ్వర శర్మను ఘనంగా సన్మానించిన సర్పంచ్ సాయిరాజ్ గౌడ్





ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ గ్రామంలో వికాస తరంగిణి, ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ
యాత్ర-శ్రీరామ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. గ్రామ నాయకులు బండారి సాయిరాజ్,గడ్డం రాజారెడ్డి, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ, నాగుల రమేష్ తదితరులు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటంతో గ్రామపంచాయతీ నుంచి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వరకు జై శ్రీరామ్ నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు. ఇటీవల కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యుల చేతుల మీదుగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ వారి జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభా పురస్కారం అందుకున్న చెరుకు మహేశ్వర శర్మను ,పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ను నాయకులు బండారి సాయిరాజ్ గడ్డం రాజారెడ్డి నాగుల రమేష్, గ్రామస్థులు, వికాస తరంగిణి బాధ్యులు, ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకల్యాణం, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణ జరగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# దేశంలో ఆగస్టు 28 నే రాఖీ పండుగ.. పండితుల స్పష్టత!



ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

శ్రావణ పౌర్ణమి తిథి ఆగస్టు 27 ఉదయం 9:08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28 ఉదయం 9:48 గంటల వరకు కొనసాగనుంది. దీంతో ఈ ఏడాది రాఖీ పండుగను ఆగస్టు 28న జరుపుకోవాలని పండితులు స్పష్టం చేశారు. రాఖీ కట్టేందుకు ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు, మధ్యాహ్నం 12:14 నుంచి 1:05 గంటల వరకు అభిజిత్ ముహూర్తం శుభప్రదమని తెలిపారు. భద్ర కాలం సూర్యోదయానికి ముందే ముగియడంతో రోజంతా రాఖీలు కట్టుకోవడానికి అనుకూలమని పేర్కొన్నారు

# ఘనంగా అనమనపూడి లో ఘనంగా గంగానమ్మ జాతర





ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

మండలంలోని అనమన పూడి గ్రామంలో వేంచేసి ఉన్న గంగానమ్మ తల్లి దేవస్థానంలో గంగానమ్మ జాతరను ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి ఏడాది జాతరను చేయడం గ్రామంలో జాతరను చేయడం ఆనవాయితీ. ఈ ఏడాది సైతం జాతరను అంగరంగ వైభోగంగా జాతరను నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గంగానమ్మకు వివిధ రకాల ఫలాలు పొట్టేలను బలిదానంగా సమర్పించారు.
గ్రామస్తులు పోతురాజు వేషధారణలో గ్రామంలో తిరిగి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.
ఈ సందర్భంగా భక్తులు గంగానమ్మ తల్లిని సందర్శించి నైవేద్యాలు సమర్పించుకున్నారు.
గంగానమ్మ జాతర సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులతో పాటు గొంగళ్ళమూడి పోలుకొండ గండేపూడి దండిగానపూడి రుద్రపాక గ్రామాలకు చెందిన సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు

# రాయికల్ సంఘమిత్ర శివాజీ యూత్ కార్యవర్గాన్ని అభినందించి

## శాలువాలతో సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శివాజీ రెడ్డి గూనే కాపు అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎంపిక కాబడిన సంఘమిత్ర శివాజీ యూత్ రాయికల్ పట్టణం కార్యవర్గం ఆదివారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
ఎమ్మెల్యే ఈ కార్యవర్గమును సన్మానించడం జరిగింది
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత సామాజిక సేవలో ముందుండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జిల్లాల చిన్న మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పడిగెల జితేందర్ రెడ్డి, కోశాధికారి ఎద్దండి జితేందర్ రెడ్డి ,కోశాధికారి బోడగం తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడ్గం శ్రీకాంత్ రెడ్డి, తురగ నవీన్ రెడ్డి , తురగ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి రాజు రెడ్డి 'కొయ్యడి జయపాల్ రెడ్డి వీరితో పాటు శివాజీ గోనె రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు జిల్లాల గంగారెడ్డి ధమ్మ గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, కొయ్యడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా అటో కార్మికుల పిలుపు మేరకు ఈనెల 24న రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపు- రాయికల్ మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు సామల్ల ప్రసాద్

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

నిరుద్యోగాన్ని తొలగిస్తానన్న పార్టీలు ప్రభుత్వాలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నారా అన్నది ప్రశ్నర్ధకంగా మారింది తప్ప నిరుద్యోగాన్ని మాత్రం పెంచుతున్నారు
పీహెచ్డీ,ఎంఎస్సీ, బీటెక్,ఎంటెక్ విద్యార్థులు చదివి ఉద్యోగశీ రాక ప్రభుత్వం చేస్తున్న మోసాలను భరించలేక ఆటో డ్రైవర్లు గా బతుకుతున్నారు అదికాక ఆర్థిక స్తోమత లేక చదువు కోక కనీసం అటో నడిపించుకుని బతుకుతామని డ్రైవర్ల శిక్షణ పొంది ఆటోలు ఈఎంఐ ద్వారా కొనుక్కుని నడుపుకుంటూ జీవనశీ సాగిస్తున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు 2023 డిసెంబర్, 9 సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా వాగ్దానం చేసినట్టు సంవత్సరానికి 12000 ఇస్తామని వాగ్దానం చేశారు ఇప్పటివరకు 34 నెలలు గడిచిన మాకు 34 వేల రూపాయలు మాకు రావాలని ఈ నెల 24న రాష్ట్రవ్యాప్తంగా అటో, క్యాబ్,వ్యాన్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక బంద్ చేయాలని రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు రాయికల్ మండల ఆటో సంక్షేమ సంఘశీ అధ్యక్షులుసామల్ల ప్రసాద్ బందుకు పిలుపునిచ్చారు



30 సంవత్సరాల నుండి ఆటో సంక్షేమ మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే ఆటో యూనియన్లకు ఒక యాప్ తయారు చేసి ఆ యాప్ ద్వారానే బుకింగ్ చేస్తే బాగుంటుందని అలాగే సంక్షేమ మండాలి ప్రభుత్వ ఏర్పాటు చేయాలని వాగ్దానాలు చేయండి కానీ మా ఆటో కార్మికుల పొట్ట కొట్టకండి-?ఉచిత బస్సు ప్రయాణం మంచిదే,కానీ మా ఆటో డ్రైవర్ల బతుకులు కూడా కాపాడాలి!,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాత బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య భారీగా పెరిగింది.,అదే సమయంలో,లోకల్ ఆటోలకు ప్రయాణికులు తగ్గిపోతేమా ఆటో డ్రైవర్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?1030 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి లోకల్ ప్రాంతాల్లో ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోలు పెరిగితేడసంవత్సరాలుగా అదే ప్రాంతంలో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న లోకల్ ఆటో డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ఆటో ఈఎంఐ లుడరోజువారీ కుటుంబ ఖర్చులుడపిల్లల చదువులుఇంధన ఖర్చులు వాహన మెయింటెనెన్స్,ఇవన్నీ ఎలా భరించాలి? మా డిమాండ్ ఒక్కటే, ఉచిత బస్సు పథకాన్ని వ్యతిరేకించడం కాదు, ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కూడా ప్రభుత్వం కాపాడాలి! లోకల్ ఆటోలకు రక్షణ కల్పించాలి. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి. మా కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి. ఆటో డ్రైవర్ కూడా ఒక కుటుంబానికి ఆధారం! మా కష్టం కనిపించాలి,మా బాధ వినిపించాలి, మా జీవనోపాధికి న్యాయం జరగాలి
ఆటో డ్రైవర్ల ఐక్యతే మా బలం మా హక్కుల కోసం మా గొంతు ఒక్కటే! ఈనెల 24న బందుకు సహకరించాలని రాయికల్ మండల ఆటో యూనియన్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సామాల్ల ప్రసాద్ తెలిపారు

# రాజకీయ నాయకుల ద్వంద్వ వైఖరిపై ప్రజల తిరుగుబాటు తప్పదు!

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

ఎన్నికల సమయంలో డబ్బులు పంపిణీ చేసి, ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ఓట్లు వేస్తున్నారని కేవలం ప్రజలను మాత్రమే తప్పుపట్టడం ఎంతవరకు సమంజసం? ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సంస్కృతిని ప్రోత్సహిస్తున్నది రాజకీయ నాయకులు కాదా? అని ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.
ప్రజలకు నీతులు చెబుతూ, ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు ముందుగా తమ పద్ధతిని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఒకప్పుడు సామాన్యులుగా ఉన్న నాయకులు నేడు వేల ఎకరాల ఆస్తులు, కోట్లాది రూపాయల సంపదను సమకూర్చుకోవడం వెనుక ఎవరి హస్తం ఉంది? చంద్రబాబు అయినా, జగన్ అయినా, లేదా మరే ఇతర ప్రతిపక్ష నాయకుడైనా, మోడీ అయినా సరే... మీరందరూ మారాలి! కటిక పేదవాడు బ్యాంకులో పది, ఇరవై లక్షల రుణం తీసుకుంటే నోటీసులతో వేధించే వ్యవస్థ, రాజకీయ నాయకుల అక్రమ సంపాదనను, అంతస్తులను మాత్రం ఎందుకు ప్రశ్నించలేకపోతోంది?
అధికారంలో ఉన్నప్పుడు తమకే ఎక్కువ ఓట్లు రావాలనే దురాశతో, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి డబ్బు రాజకీయాలకు తెరలేపుతున్నది



రాజకీయ నాయకులే కదా! ఎన్నికలొస్తే చాలు నాయకులు పార్టీ జెండాలు పట్టుకుని ప్రజలను కొట్టుకునేలా ప్రేరేపిస్తారు.
ఆ తర్వాత అగ్ర నాయకులు పదవుల కోసం ఎవరితోనైనా సర్దుకుపోతారు. కానీ, మధ్యలో అమాయక ప్రజలు, కార్యకర్తలు మాత్రం జెండాలు మోసి ప్రాణాలు కోల్పోతున్నారు. రాయలసీమ వంటి ప్రాంతాలలో తమ ఇళ్లను, ఆస్తులను అక్కడే వదిలిపెట్టి,ఊరుకాని ఊరు వెళ్లి తలదాచుకోవాల్సిన దుస్థితికి అమాయక ప్రజలను నెట్టింది మీ స్వార్థ రాజకీయాలు కాదా?
మరోవైపు అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. రైతు పొలంలో వేసే ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినా, పండించిన పంటకు మాత్రం కనీసం గిట్టుబాటు ధర కల్పించడంపై ఏ ఒక్కరు



కూడా మాట్లాడరు. కేవలం ప్రజల దృష్టిలో మమ్మల్ని మించిన వాళ్ళు లేరంటూ డబ్బా కొట్టుకోవడం తప్ప, రైతుల బతుకులు మార్చడానికి ఎవరూ ముందుకు రారు.
ఓటుకు డబ్బులు ఇస్తున్నారంటూ ప్రజలను విమర్శించేముందు,డబ్బులు పంచి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నాయకులు తమ అవినీతిని ఎడమొహం పెట్టి ఎందుకు ప్రశ్నించుకోరు? ఓటర్లు చైతన్యవంతులై, ఏ పార్టీ నాయకులనైనా నిలదీసే రోజులు దగ్గరపడ్డాయి. నాయకులే ముందుగా మారితేనే ఈ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి నిజమైన విలువ దక్కుతుంది.

# జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో 69 వైద్య అధ్యాపక పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్య అధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.Rt.No.1276, ఫైనాన్స్ (HRM.VII) డిపార్ట్మెంట్,తేదీ:16.07.2026ప్రకారం,31.03.2027 వరకులి కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు.
ఖాళీలవివరాలుప్రొఫెసర్లు 11 పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్లు 29 పోస్టులు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు 29 పోస్టులు-మొత్తం 69 పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.
అర్హత కలిగిన అభ్యర్థులు 24.08.2026 ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించే వాక్-ఇన్ ఇంటర్వ్యూకు




హాజరు కావచ్చని తెలిపారు.
వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు, అనుభవం, రిజిస్ట్రేషన్ తదితరఒరిజినల్ధ్రువపత్రాలతో పాటు అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు.
పోస్టుల వారీగా అర్హతలు, ఎంపిక విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర పూర్తి వివరాలను [www.gmcjagtial.com](http://www.gmcjagtial.com)మరియుhttps://jagtial.telangana.gov.in/ వెబ్సైట్ల లో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు.
ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు చేపడుతున్న ఈ నియామకాల తో జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనా సిబ్బంది అందుబాటు పెరిగి, వైద్య విద్యార్థులకు మెరుగైన బోధన, శిక్షణ అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.
ప్రభుత్వ వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యసిబ్బందిసమర్థవంతంగావిధులునిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# మెట్పల్లిలో ఆరేళ్ల ప్రేమ, పెళ్లికి గల్ఫ్ వెళ్ళేముందు,పెళ్లిచేసుకుంటా, వచ్చినశీక,మాట మార్చిన,ప్రియుడి ఇంటి ముందు యువతి బైఠాయింపు

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

మానవ మృగాశీ చేతిలో మరో అభల మోసపోయిన ఉదాంతం జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో ఆరేళ్లుగా కొనసాగుతున్న ప్రేమ వ్యవహారం వివాదంగా మారింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు మాట మార్చి మోసం చేస్తున్నాడంటూ ఓ యువతి ప్రియుడి ఇంటి ముందు బైఠాయించింది.యువతి తెలిపిన వివరాల ప్రకారం.. మెట్పల్లి పట్టణంలోని ఏకలవ్యనగర్కు చెందిన అంగడి శిరీష, అదే కాలనీకి చెందిన పాలకుర్తి సతీష్ గత ఆరు సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నారు. సతీష్ గల్ఫ్వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చాడని, దీంతో తనకు వచ్చిన ఇతర వివాహ సంబంధాలను





సైతం వద్దని చెప్పానని శిరీష తెలిపింది. అయితే ప్రస్తుతం సతీష్ మాట మార్చి తనను పెళ్లి చేసుకోనని చెబుతున్నాడని ఆమె ఆరోపించింది. తనను అలాగే ఉంచుకుంటానని, వేరేపెళ్లిచేసుకోవాలని చెబుతున్నాడని వాపోయింది. అంతేకాకుండా తన తండ్రి తనతో శిరీషను పెళ్లి చేసుకోవద్దనిప్రమాణం చేయించాడని, ఇద్దరికీ వరుస కుదరదంటూ సతీష్ సాకులు చెబుతున్నాడని ఆమె పేర్కొంది.
దీంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం నుంచి సతీష్ ఇంటిముందు శిరీష బైఠాయించింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, ఇరువర్గాల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. యువతి చేసిన ఆరోపణలపై పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# విశాల్ వైద్యానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత.



త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

రాయికల్‌పట్టణంలోనివిశ్వశాంతిహైస్కూల్‌లో2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులుమానవతాదృక్పథాన్నిచాటుకున్నారు.ఇటీవలగాయపడినవిశాల్‌అనే యువకుడి వైద్య ఖర్చులకు అండగానిలిచిరూ.12వేల ఆర్థిక సహాయం అందించారు. కష్టాల్లో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావించి ఈ ఆర్థిక సహాయం చేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాన్ని కొనసాగిస్తూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విశాల్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు.

వైద్య ఖర్చుల కోసం పూర్వ విద్యార్థులు అందించిన సహాయం అభినందనీయమని విశ్వశాంతి హైస్కూల్ ప్రిన్సిపాల్‌మచ్చగంగాధర్‌అన్నారు.సమాజంలోఅవసరంలో ఉన్న వారికి ఇలాంటి సహాయాలు అందించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తొగిటి గోపి, గద్దె రాజేష్, తీగుళ్ల గోపి, బెజ్జంకి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# “విద్యార్థుల భవిష్యత్తుకు భద్రతా బాట.. సైబర్ నేరాలు, డ్రగ్స్, ఫోక్సోపై అవగాహన”.

త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన హాస్టల్ విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్ప్రభావాలు, ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్ఐ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. అతిథులుగా ఏఎస్సిడిఓ మధిర డివిజన్ అధికారి ఏ.గోపీచంద్ నాయక్ మరియు జూనియర్ కాలేజీ లెక్చరర్ కొండలరావు పాల్గొన్నారు.

ఎస్సై కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఫోక్సో చట్టం పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ఫోక్సో చట్టం విధివిధానాలను వివరించారు. డ్రగ్స్ వాడటం వలన కలిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్ వాడటం వలన జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోయాయని సైబర్ నేరాలు విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని



తెలిపారు. హాస్టల్ వసతులు ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జి.వెంకటేశ్వర్లు హాస్టల్ వార్డెన్ విద్యార్థులకు మరెన్నో చదువుకుంటే ఉన్నతమైన ఉద్యోగాలు వస్తాయని తెలియజేసినారు. విద్యార్థులు మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర టౌన్ కాంగ్రెస్‌లో మాలలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి: మాల మహానాడు.



త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

మధిర టౌన్ కాంగ్రెస్‌లో మాలలకు 4 డివిజన్ అధ్యక్ష పదవులు ఇవ్వాలి

22 వార్డు డివిజన్లలో కనీసం 4 డివిజన్లు మాలలకు కేటాయించాలి: మాల మహానాడు

మధిర: మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయబోయే 22 వార్డు డివిజన్ల అధ్యక్ష పదవుల్లో కనీసం 4 డివిజన్ అధ్యక్ష పదవులను మాల సామాజిక వర్గానికి కేటాయించాలని మధిర మాల మహానాడు కమిటీ కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేసింది.

మధిర పట్టణంలో 2,000 మందికి పైగా మాలలు ఉన్నారని, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మాలలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని కమిటీ పేర్కొంది.

మాలలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూడకుండా, రాజకీయంగా ఎదిగేలా కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలని మాల మహానాడు కమిటీ స్పష్టం చేసింది. వార్డు స్థాయిలో మాల నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించి, రాజకీయంగా ఎదిగే అవకాశాలు కల్పించాలని కోరింది.

మాలలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రాంతాలు:

21వ వార్డు ఆర్‌సీఎం చర్చి ప్రాంతం
20వ వార్డు సిద్ధారెడ్డి నగర్
3వ వార్డు అంబరుపేట
2వ వార్డు ఎంప్లాయిస్ కాలనీ
7వ వార్డు మడుపల్లి

ఈ ప్రాంతాల్లో మాలల జనాభా, సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కనీసం 4 డివిజన్ అధ్యక్ష పదవులను మాలలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని కమిటీ డిమాండ్ చేసింది.

మధిర పట్టణంలో 2,000 మందికి పైగా ఉన్న మాలలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, మాల నాయకత్వాన్ని రాజకీయంగా బలోపేతం చేయాలని కమిటీ కోరింది.

“మాలలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పించాలి”

మధిర టౌన్ మాల మహానాడు కమిటీ
బొల్లెదు రాజేందర్
మధిర టౌన్ మాల మహానాడు అధ్యక్షుడు
నీలం రమేష్ బాబు
మధిర టౌన్ మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్
నల్లపు శేఖర్
మధిర నియోజకవర్గ మాల మహానాడు ఇన్‌చార్జ్

# ప్రభుత్వ భూములపై మట్టి మాఫియా కన్ను.. సర్వే నంబర్ 53లో అక్రమ తవ్వకాలకు సన్నాహాలు.

త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

మధిర మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 53కు చెందిన ప్రభుత్వ పెద్ద బీడు భూముల్లో మట్టి మాఫియా అక్రమ దందా షురూ.అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ప్రభుత్వభూములనుకొందరుస్వార్థపరులువ్యాపారకేంద్రంగా మార్చుకుంటున్నారు.ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగామట్టిని తవ్వి విక్రయించేందుకు ప్రయత్నాలు.అసలేం జరుగుతోంది ప్రభుత్వానికి చెందిన స్థలంలో దాదాపు 20 నుంచి 30 అడుగుల మేర లోతుగామట్టి/గ్రావెల్‌తవ్వకాలు జరిపేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఆ ప్రాంతంలో మధిర మున్సిపాలిటీ రెండో వార్డుకు సమీపంలో ఉండి ఎక్కువగా వరద ముంపుకు గురి అవుతా ఉంది.ఇలా 20 30 అడుగుల లోతులో మట్టిని జెసిపి లతో తీయడం వల్ల భవిష్యత్తులో మరింత లోతట్టు ప్రాంతంగా ముంపుకు గురై మధిర మున్సిపాలిటీ లోతట్టు ప్రాంతాలు దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉండవచ్చు.ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న కొంతమంది వ్యక్తులు ఆ భూమిని సాగు చేయకుండా ఎకరాకు సుమారు రూ. 12 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు రేటు కుదుర్చుకుని మట్టిని బహిరంగంగా అమ్ముతున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ భూములను కేవలం వ్యవసాయ సాగుకు మాత్రమే



వినియోగించుకోవాల్సి ఉండగా, మట్టిని తవ్వి వ్యాపారం చేసేందుకు ఎటువంటి అనుమతులు లేవు. అయినప్పటికీ యథేచ్ఛగాభూగర్భాన్నితవ్వేస్తూనిబంధనలనుకాలరాస్తున్నారు.అధికారులుస్పందించికఠిన చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ ఆస్తిని కొల్లగొడుతూ అక్రమంగా కోట్లాది రూపాయలు గడిస్తున్న వారిపై రెవెన్యూ, మున్సిపల్, మైనింగ్ అధికారులు తక్షణమేదృష్టిసారించాలనిస్థానికప్రజలుకోరుతున్నారు.వెంటనేక్షేత్రస్థాయిలోవిచారణజరిపి,అక్రమమట్టితవ్వకాలనుఅడ్డుకోవడంతోపాటుబాధ్యులపైక్రిమినల్‌కేసులునమోదుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ దందాలు, ప్రజా సమస్యలపై రాజకీయ నాయకుల ఉదాసీనతపై తీవ్ర నిరసన!



త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

హైదరాబాద్ కేంద్రంగా రాజకీయ నాయకులు చేస్తున్న స్వార్థ రాజకీయాలు, రియల్ ఎస్టేట్ దందాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజా సంక్షేమం గురించి మాట్లాడాల్సిన నాయకులు, వ్యక్తిగత స్వార్థంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. అధికారంలో ఉన్నామని విర్రవీగుతూ ప్రతిపక్షాలపై, కిందిస్థాయి నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం? ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించుకోవడంపై ప్రజల నుంచి నిలదీతలు ఎదురుంటున్నాయి. ఇప్పటికైనా నాయకులు తమ బుద్ధి మార్చుకోకపోతే, ప్రజలే తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయి. అధికార పార్టీ అని లేదు, ప్రతిపక్షం అని లేదు... ప్రజల దృష్టిలో అందరూ ఒక్కటే!

ఇదే సమయంలో, రాష్ట్రంలో పాలన సాగిస్తున్న రాజకీయ నాయకులు మరియు ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాలు తారాస్థాయికి చేరాయి. హైదరాబాద్ వంటి మహానగరంలో ఒకవైపు రికార్డు స్థాయి ధరలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగుతుంటే, మరోవైపు సామాన్యుల ఆస్తులు, అనుమతులు పొందిన నిర్మాణాలను కూడా 22-ఏ వంటి నిబంధనలతో ఇబ్బంది పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య ప్రజల సమస్యలను పక్కనపెట్టి, కేవలం నాయకులు తమ ఆస్తులను కాపాడుకోవడానికి, రియల్ ఎస్టేట్ దందాలు సాగించుకోవడానికి రాజకీయాలను వాడుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన నాయకులు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారు.

# మాదాపూర్‌లో కుప్పకూలిన బహుళ అంతస్తుల భవనం.. అధికారుల వైఫల్యంపై ప్రజల ఆగ్రహం!



త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

హైదరాబాద్ కేంద్రంగా రాజకీయ నాయకులు మరియు అధికారుల కుమ్మక్కుతో సాగుతున్న స్వార్థ రాజకీయాలు, అక్రమ నిర్మాణాల దందాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజా సంక్షేమం గురించి మాట్లాడాల్సిన నాయకులు, వ్యక్తిగత స్వార్థంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కేవలం రియల్ ఎస్టేట్ లాభాల కోసం నిబంధనలను గాలికొదిలేసి, నాలాలపై సైతం బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నాయకులు, అధికారులు తమ తీరు మార్చుకోకపోతే, ప్రజలే తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయి. అధికార పార్టీ అని లేదు, ప్రతిపక్షం అని లేదు... ప్రజల దృష్టిలో అక్రమాలను ప్రోత్సహించే వారందరూ ఒక్కటే!

ఇదే కోవలో, హైదరాబాద్‌లోని మాదాపూర్ అంజయ్య నగర్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం 50-60 గజాల స్థలంలో ఎలాంటి సరైన అనుమతులు లేకుండా నిర్మించిన ఏడు అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలడంతో ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోవడం, పక్కనే ఉన్న భవనాలపై పడటంతో అమాయక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురికావడం అత్యంత బాధాకరం. నాసిరకం నిర్మాణాలు, అక్రమ కట్టడాలపై ముందుగానే హెచ్చరించాల్సిన మున్సిపల్, టౌన్‌ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లనే ఇలాంటి ప్రాణనష్టం జరుగుతోందని స్థానికులు మండిపడుతున్నారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన వ్యవస్థలు పూర్తిగా విఫలమవడమే ఈ ప్రమాదాలకు అసలు కారణం. ఇప్పటికైనా నగరంలో జరుగుతున్న ఇలాంటి అక్రమ కట్టడాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని

# జలవివాదాలపై నాలుగు రాష్ట్రాలతో కేంద్రం కీలక సమావేశం!

త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026



కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాలపై కేంద్ర ప్రభుత్వం మరింత లోతుగా దృష్టి సారించింది. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న నదీ జలాల పంపిణీ, ప్రాజెక్టుల వాటాలు మరియు అంతర్రాష్ట్ర వివాదాలపై కేంద్రహోంశాఖ,జలశక్తిశాఖలుసంయుక్తంగా కీలకచర్యలకుఉపక్రమించాయి.

తమిళనాడులోనిమహాబలిపురంలో(మామల్లపురం) కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని ఎవరి వాదనలు, న్యాయమైన హక్కులను వారు ప్రస్తావించారు.కోర్టు కేసులు, సుదీర్ఘకాలిక వివాదాల కారణంగా నీరంతా వృథాగా సముద్రం పాలవుతోందని, దీనివల్ల ఏ రాష్ట్రానికి కూడా పూర్తి ప్రయోజనం దక్కడం లేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రిఆందోళనవ్యక్తంచేశారు.

సుదీర్ఘకాలంగాకొనసాగుతున్నఉద్రిక్తతలకుతెరదించుతూ,ప్రతిసారీన్యాయపోరాటాల కంటే పరస్పర చర్చల ద్వారానే సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన రాష్ట్రాలకు సూచించారు. దీనిలో భాగంగానే సెప్టెంబర్ మొదటి వారంలో లేదా ఆ తర్వాత కేంద్రం ఆధ్వర్యంలో ఈ నాలుగు రాష్ట్రాల ప్రత్యేక ప్రతినిధులతో మరో ఉత్కంఠభరితమైన ఉన్నత స్థాయి సమావేశం జరిగే అవకాశం ఉంది.

# నాటు బాంబు పేలి మహిళకు తీవ్ర గాయాలు.



త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం గూడెపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత కలకలం సృష్టించింది. పొలంలో కూలి పనికి వెళ్లిన మహిళా కూలీపై నాటు బాంబు పేలి తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

గూడెపల్లి గ్రామానికి చెందిన మోరె రాజు తన పొలంలో మిరప తోట పెట్టేందుకు భూమిని దున్నించి, నలుసు ఏరేందుకు కూలీలను పిలిచాడు. ఇదే క్రమంలో చేనులో పనులు చేస్తున్న గుండె స్వర్ణలత (34) అనే మహిళా కూలీకి భూమిలో గట్టిగా ఏదో తగిలింది. దానిని ఆమె కొడవలితో కదిలించడంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో బాంబు పేలుడు సంభవించింది.

ఈ ప్రమాదంలో స్వర్ణలత ముఖం, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం పరకాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

చేనులో బాంబు పేలడంపై స్థానికంగా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో నక్సలైట్ల సంచారం ఉండటంతో అప్పట్లో నాటిన మర్చిపోయిన బాంబు అయి ఉండవచ్చని కొందరు భావిస్తుండగా, భూ వివాదాల నేపథ్యంలో ఎవరైనా కక్షతో పొలంలో పెట్టారా అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తును ముమ్మరం చేశారు.

# అర్ధరాత్రి భారీ వర్షం: జలమయమైన రోడ్లు.



త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రాత్రి భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో రాత్రి 10 గంటల తర్వాత కుండపోత వర్షం మొదలై, రాత్రి 2 గంటల వరకు ఎడతెరిపి లేకుండా కొనసాగింది.ఈ భారీ వర్షం కారణంగా నగరంలోని బంజారాహిల్స్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, మాదాపూర్, సికింద్రాబాద్ వంటి ప్రధాన ప్రాంతాల్లోని రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో పాటు రోడ్లపై భారీగా నీరు నిలవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి వేళ అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# వరంగల్ ఆర్టీసీలో 90 మంది కాంట్రాక్ట్ కండక్టర్ల తొలగింపు




త్రి నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

వరంగల్ ఆర్టీసీ రీజియన్‌లో గత ఏడాది కాలంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న సుమారు 90 మంది కండక్టర్లను అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే తొలగించారు. హనుమకొండ చౌరస్తాలోని ఆర్టీసి రీజినల్ మేనేజర్ (RM) కార్యాలయం పరిధిలోని ఏడు డిపోలకు చెందిన ఈ కండక్టర్లకు డిసెంబర్ 31 వరకు కాంట్రాక్ట్ గడువు ఉన్నప్పటికీ, ఆగస్టు 21 నుంచే వారిని విధులనుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం తీవ్ర కలకలం రేపింది.గతంలో మేడారం మహాజాతర వంటి కీలక సమయాల్లో సైతం తాము అంకితభావంతో సేవలు అందించామని, యాజమాన్యం తమ సేవలను వినియోగించుకున్న తర్వాత ఇప్పుడు ఎలాంటి కారణం చూపకుండా రాత్రికి రాత్రే తొలగించడం దారుణమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయిన కండక్టర్లు హనుమకొండలోని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.

ఈ అకస్మాత్తు తొలగింపుపై స్పందించిన ఆర్ఎం భవానీప్రసాద్ కాంట్రాక్ట్ పూర్తయిన వారిని తొలిగించామని, సంబంధిత ఏజెన్సీలను సంప్రదించాలని వివరణ ఇచ్చినట్లు సమాచారం.

ఈ అన్యాయంపై స్పందించాలని కోరుతూ బాధిత కండక్టర్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

డిసెంబర్ వరకు గడువు ఉన్నందున తమను తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

## ఉషోదయ హాస్పిటల్ ను ప్రారంభించిన భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు.

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

విద్య, వైద్య రంగంలో భీమవరం ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, కార్పోరేట్ స్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం జెపి రోడ్డులో ఉషోదయ హాస్పిటల్ ను ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు లు ప్రారంభించారు. అత్యాధునిక సదుపాయాలతో మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, పట్టణ ప్రముఖులు, కూటమి



నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనం 'ఆంధ్రకేసరి'





**- ప్రకాశంచౌక్ లో ప్రకాశం పంతులు విగ్రహం నిర్మాణం మహా అద్భుతం**
**- ఎమ్మెల్యే అంజిబాబు**

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనం 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. టంగుటూరి విగ్రహ నిర్మాణ కమిటీ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం భీమవరం ప్రకాశం చౌక్ లోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు స్వాతంత్ర సమరయోధుడిగా, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రజల మనసులో ఆ మహనీయులు చిరస్మరణీయంగా నిలిచారని, ఆయన త్యాగం, సాహసం భావితరాలకు ఆదర్శమన్నారు. భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ లో టంగుటూరి ప్రకాశంపంతులువిగ్రహాన్నినెలకొల్పడంమహాఅద్భుతమని అన్నారు.కార్యక్రమనిర్వాహకులు చెరుకువాడరంగసాయి, కంతేటివెంకటరాజు మాట్లాడుతూ భీమవరం ప్రకాశం చౌక్ లో ఎంతో మంది దాతలు సహకారంతో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశామని అన్నారు. అనంతరం విగ్రహ శిల్పి ను సత్కరించారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 24 నుంచి 26 వరకు జిల్లాలో పర్యటన: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆగస్టు 24వ తేదీ (సోమవారం) ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి, ఉదయం 7.20 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం ఉదయం 7.30 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుంచి బయలుదేరి, ఉదయం 9.00 గంటలకు వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుంటారు. సాయంత్రం 6.00 గంటలకు చౌటపాలెంలో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలంలో రాత్రి బస చేస్తారు.

ఆగస్టు 25వ తేదీ (మంగళవారం) ఉదయం 6.45 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలం నుంచి బయలుదేరి, ఉదయం 8.45గంటలకు వింజమూరులోని వైశ్య బజార్‌లో శ్రీ రాజా సత్యనారాయణ గారి నివాసానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 9.45 గంటలకు బయలుదేరి, ఉదయం 9.50 గంటలకు వై.ఆర్. జూనియర్ కళాశాలకు చేరుకుంటారు. ఉదయం 10.00 గంటలకు నిర్వహించే వై.ఆర్. జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు వింజమూరు నుంచి బయలుదేరి, మధ్యాహ్నం 1.30 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలానికి చేరుకుంటారు. అక్కడే రాత్రి బస చేస్తారు.

ఆగస్టు 26వ తేదీ (బుధవారం) ఉదయం 6.45 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలం నుంచి బయలుదేరి, ఉదయం 7.15 గంటలకు గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. ఉదయం 7.25 గంటలకు గూడూరు రైల్వే స్టేషన్ నుంచి సంఘమిత్ర సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ లో బయలుదేరి, ఉదయం 9.40 గంటలకు తమిళనాడులోని పెరంబూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు.

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

ఆదివారం మాచర్ల టౌన్ లోని 22వ వార్డ్ లో ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు వారి సతీమణి శోభరాణి పెళ్లిరోజు సందర్భంగా నిండు నూరేళ్లు సంతోషాలతో వుండాలని, ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను, మంజుల వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి ఏడుకొండలు, దేరంగుల చెన్నకేశవులు, కంభంపాటి బాబు, మంజుల వెంకయ్య, ఉపుతోళ్ళ వెంకటేశ్వర్లు (కొట్టు), కొమెర శ్రీను, వేముల బాల స్వామి .కొమెర సాంబ, చల్లా వెంకటేశ్వర్లు, ఉపుతోళ్ళ ఏడుకొండలు, మంజుల శ్రీను, బత్తుల కుమార్, దేరంగుల పెద్ద దాసరయ్య, మంజుల లక్ష్మణ్ మరియు పలువురు



కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన శివారెడ్డి.



ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన వారి జీవితం నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## 10వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం.

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

మాచర్ల పట్టణంలోని పదో వార్డు నందు మాచర్ల శాసనసభ్యులు, మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మరియు మాచర్లనియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య ఆధ్వర్యంలో రెండేళ్ల పాలన కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే"ఇంటింటికితెలుగుదేశం"కార్యక్రమంనిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమంలో వార్డులోని ప్రజలకు కూటమి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వేముల మంగమ్మ చల్లా నాగమణి, మల్లెల శివ, బత్తుల చెన్నకేశవులు,



మంజుల చెన్నయ్య, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, సుధాకర్, యూనిట్ ఇంచార్జ్ కేతావత్ శంకర్



నాయక్‌మరియువార్డులోనితెలుగుదేశంపార్టీకార్యకర్తలు,అభిమానులుపాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఉన్నత స్థానే విద్యాసంస్థకు నిజమైన గౌరవం.

**- జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి.**
**- కొత్తవలస గిరిజన ఆశ్రమ పాఠశాల పూర్వ విద్యార్థుల అభినందన**
**- గురువుల బోధన, క్రమశిక్షణే మమ్మల్ని ఉన్నతంగా నిలబెట్టింది.**
**- చిన్ననాటి మిత్రులు ఉన్నత పదవుల్లో ఉండటం గర్వకారణం.**

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

ఒకే పాఠశాలలో, ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు నేడు సమాజంలో వేర్వేరు ఉన్నత రంగాల్లో స్థిరపడి సేవ చేస్తుండటం ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తుందని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి వ్యాఖ్యానించారు.

అనంతగిరి మండలం కొత్తవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో చదువుకున్న నాటి జ్ఞాపకాలను, పూర్వ విద్యార్థుల ప్రగతిని స్మరించుకుంటూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

**అనుబంధాలు... తీపి జ్ఞాపకాలు:**

ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, "కొత్తవలస ఆశ్రమ పాఠశాల మాకు కేవలం చదువు నేర్పిన విద్యాలయం మాత్రమే కాదు, మా జీవితాలకు బలమైన పునాది వేసిన దేవాలయం. ఒకే బెంచిపై కూర్చుని చదువుకోవడం, సరదాగా గడపడం, ఒకరికొకరు తోడుగా నిలవడం వంటి జ్ఞాపకాలుఇప్పటికీనాకళ్లముందే మెదులుతున్నాయి. ఎంత ఎదిగినా చిన్ననాటి స్నేహాలు, ఆ మధుర



అనుభూతులు జీవితాంతం చెరిగిపోవు" అని భావోద్వేగానికి లోనయ్యారు.

**గురువుల రుణం తీర్చుకోలేనిది:** తమకు విద్యాబుద్ధులు నేర్పిన సూర్యరావు, సోమర, మత్స్యలింగం, కోటేశ్వరరావు తదితర ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా స్మరించుకున్నారు. "మాలో అక్షర జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, సామాజిక స్పృహ, మానవీయ విలువలను నూరిపోసిన మా గురువులందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. వారు చూపిన సన్మార్గమే నేడు మమ్మల్ని సమాజంలో మంచి స్థితిలో నిలబెట్టింది" అని తెలిపారు.

**వివిధ రంగాల్లో మెరిసిన కొత్తవలస కిరణాలు:**

పాఠశాలలో ఒకే తరగతి గదిలో చదువుకున్న అనేకమంది మిత్రులు నేడు సమాజానికి విభిన్న రంగాల్లో దిశానిర్దేశం చేస్తుండటం విశేషమని ఆయన పేర్కొన్నారు.

**విద్యా రంగం:** గంగరాజు (డి.ఎడ్, బీఎస్సీ బీఎడ్) లెక్చరర్‌గా విద్యార్థులను తీర్చిదిద్దుతుండగా, హరీష్ పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రొఫెసర్‌గా ఉన్నత విద్యాబోధన అందిస్తున్నారు.

**న్యాయ రంగం:** తన చిన్ననాటి ప్రాణస్నేహితుడు, క్లాస్మేట్ ఎల్.బి. ప్రేమ్ కుమార్ న్యాయ విద్య పూర్తి చేసి అడ్వకేట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం తనకు ప్రత్యేకంగా ఎంతో గర్వకారణమని చిట్టం మురళి అన్నారు.

**వైద్య & సమాచార రంగం:** గణేష్ ఫార్మసిస్ట్‌గా వైద్య సేవల్లో, సుధాకర్ 'ఆంధ్రజ్యోతి' విలేకరిగా ప్రజల గొంతుకగా నిలుస్తున్నారు.

**సామాజిక, ఆధ్యాత్మిక రంగాలు:** వి.రాజు (ఎం.ఏ పొలిటిక్స్) సాంఘిక సంక్షేమ మిషనరీ సేవల్లో పాల్గొంటుండగా, మరికొందరు పాస్టర్లుగా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతున్నారు.

**మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్ష:** గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు స్వశక్తితో, క్రమశిక్షణతో ఉన్నత విద్యనభ్యసించి ఈ స్థాయిలో నిలవడం ప్రస్తుత తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. "మా మిత్రులందరూ భవిష్యత్తులోమరిన్నిఉన్నతశిఖరాలనుఅధిరోహించి, సమాజశ్రేయస్సుకు,గిరిజనప్రాంతాలఅభివృద్ధికితమ వంతుసేవలుఅందించాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నాను"అనిచిట్టం మురళి ఆకాంక్షించారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం: జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఆదివారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, కలెక్టరేట్ సిబ్బంది టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. టంగుటూరి ప్రకాశం పంతులు దేశ స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించారని, ప్రజల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన మహోన్నత నాయకుడని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి నిలిచిన ఆయన ధైర్యసాహసాలు, త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.



1921లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు తన న్యాయవాద వృత్తిని త్యజించి జాతీయోద్యమంలోకి ప్రవేశించిన ప్రకాశం పంతులు, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో బ్రిటిష్ పోలీసుల తుపాకులకు ఎదురు నిలిచి ధైర్యాన్ని ప్రదర్శించినందుకు ఆయనకు 'ఆంధ్రకేసరి' బిరుదు లభించిందని పేర్కొన్నారు.

1928లో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో రౌడీలు, పోలీసుల కాల్పులకు భయపడకుండా ఎదురు నిలిచి నిలిచిన ఆయన ధైర్యం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోయిందన్నారు. ప్రజాసేవ, దేశభక్తి, నిస్వార్థ నాయకత్వానికి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సుబ్బారాయుడు నరసాపురం నియోజకవర్గం లో పట్టున్న నాయకుడు.

**- మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కి కార్యకర్తల్లో ప్రజల్లో తగ్గని ఆదరణ**
**- సుబ్బారాయుడు పుట్టినరోజు సందర్భంగా నియోజవర్గంలో పలు సేవా కార్యక్రమాలు అన్నదానం**

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా తనదైన ముద్ర వేసుకున్న సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు. నరసాపురం రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగి, ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా వివిధ పదవుల్లో ప్రజలకు సేవలందించారు. ఆయన జన్మదినం సందర్భంగా అభిమానులు, అనుచరులు, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

నరసాపురం నియోజకవర్గం నుంచి 1989 నుంచి వరుసగా నాలుగుసార్లు తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుబ్బారాయుడు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా గుర్తింపు పొందారు. అనంతరం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగానూ పనిచేశారు. రాజకీయ జీవితంలో ఎన్నో మలుపులు




ఎదుర్కొన్న సుబ్బారాయుడు 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి నరసాపురం నుంచి పోటీ చేశారు. అనంతరం వివిధ రాజకీయ పరిణామాల నేపథ్యంలో పలు పార్టీల్లో కొనసాగారు. 2022లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆయన, 2024లో జనసేన పార్టీలో చేరారు. పదవులు మారినా నరసాపురం ప్రాంతంతో తన అనుబంధాన్ని కొనసాగిస్తూ వచ్చినసుబ్బారాయుడికి స్థానికంగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ప్రజా సమస్యలపై స్పందించడం, తన రాజకీయ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించడం ఆయన రాజకీయ ప్రస్థానంలో కనిపించే ముఖ్య లక్షణాలుగా అనుచరులు చెబుతుంటారు. సుదీర్ఘ




రాజకీయ ప్రయాణంలో విజయాలు, సవాళ్లు, రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగిన సుబ్బారాయుడు తన అనుభవంతో నరసాపురం రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

జన్మదినం సందర్భంగా కొత్తపల్లి సుబ్బారాయుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఆయనఆయురారోగ్యాలతో,సంతోషంగామరిన్నిసంవత్సరాలుప్రజాసేవలోకొనసాగాలనిఅభిమానులు,అనుచరులుఆకాంక్షిస్తున్నారు.

## మతమార్పిడి ముఠాలపై కఠిన చర్యలు
## బిజెపి రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి డిమాండ్

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026



రాష్ట్రంలో మతమార్పిడి ముఠాలను ఏరివేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు కందికట్ల రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఆమె నెల్లూరులో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాకినాడలో పంచాయతీరాజ్ ఇంజనీర్ నూకరాజు కుటుంబంతో సహా గోదావరిలో దూకి ప్రాణాలు వదిలారని, ఈ వ్యవహారంలో నిందితుడు సాదిక్ ను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర హోంమంత్రికి లేఖ కూడా రాసినట్లు తెలిపారు. మతమార్పిడి ముఠాల వెనక ఎవరు ఉన్నారనే విషయం కూడా తేల్చాలని ఆమె కోరారు.

## ఉషోదయ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ .








ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

భీమవరం జువ్వలపాలెం రోడ్డులోని ఉషోదయ హాస్పిటల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన పుదుచ్చేరి ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావుకి బొమ్మిడి నాయకర్ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పుదుచ్చేరి ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు తో కలిసి ఉషోదయ హాస్పిటల్స్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన భవనంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని, ఉషోదయ హాస్పిటల్స్ మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆకాంక్షించారు.

## వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరునికి ఊంజల్ సేవ..

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026



భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల్ సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

## వాడవాడలా మావుళ్ళమ్మ జాతరలు నిర్వహించడం శుభ పరిణామం





- భీమవరంలోని 14,25,26 వార్డులో సుంకర పద్దయ్య, చిన్ని వారి తోట, సెంట్ ఆన్స్ రోడ్డులో జాతర
- మహోత్సవాలను ప్రారంభించిన
- ఎమ్మెల్యే అంజిబాబు

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026

శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ప్రతి వారం నిర్వహించడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఆదివారం భీమవరం పట్టణంలోని 14,25,26వ వార్డులోని సుంకర పద్దయ్య వీధిలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జాతర కమిటీ, 14వ వార్డులోని టిడిపి పట్టణ అధ్యక్షులు మద్దుల రాము అధ్వర్యంలో నిర్వహించిన శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని, 26వ వార్డు సెయింట్ ఆన్స్ రోడ్డులోని జాతర కమిటి అధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఎమ్మెల్యే అంజిబాబు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఇటువంటి జాతర మహోత్సవాలు పట్టణ, గ్రామ శాంతిని కోరుకుంటాయని, అమ్మవారి కరుణ కటాక్షలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం శక్తి వేషాలతో గరగల నృత్యాలతో, కాంతార వేషధారణలు, బుట్ట బొమ్మలు, శివ పార్వతులు, అఘోరాలు వంటి వేషధారణ ప్రదర్శనలతో వాడవాడలా అమ్మవారి జాతర మహోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల జాతర కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## తుది పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శన...

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన తుది పోలింగ్ స్టేషన్స్ ప్రచురణ కార్యక్రమం నిర్వహించారు. ఆ జాబితాలను ఆదివారం మండల డిప్యూటీ ఎంపీడీఓ జీఎస్ఎస్ అంజనాదేవి నోటీసు బోర్డులో ప్రదర్శించారు. పోలింగ్ స్టేషన్స్ తుది జాబితాను ప్రజల పరిశీలనార్థం ప్రచురించినట్లు ఆమె తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను ప్రచురించటం జరిగిందన్నారు. మండల ప్రజలు పరిశీలించుకోవచ్చని డిప్యూటీ ఎంపీడీఓ తెలిపారు. ఆగష్టు 26 లోపు అబ్జెక్షన్స్ ఉంటే తెలుపవచ్చునన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారాయణ సేవలు నెల్లూరు ప్రజలకు వరం.

- తాళ్లపాక అనురాధ
- ఇంటి ముంగిటకే కార్పొరేట్ వైద్యం..
- నెల్లూరులో దిగ్విజయంగా నారాయణ ఆన్ వీల్స్
- బడి పిల్లల ఆరోగ్యానికి కొండంత అండ..
- RSR పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026



నెల్లూరు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా మంత్రి నారాయణ సొంత నిధులతో నిర్వహిస్తున్న నారాయణ ఆన్ వీల్స్ వైద్య సేవా యజ్ఞం దిగ్విజయంగా కొనసాగుతోంది. సామాన్యుల ఇంటి ముంగిటకే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేయడమే కాకుండా, పూట పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు కొండంత అండగా నిలుస్తున్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సుమారు 3 కోట్ల వ్యయంతో అందుబాటులోకి వచ్చిన నారాయణ ఆన్ వీల్స్ మొబైల్ క్లినిక్ ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు నిరంతరాయంగా అందుతున్నాయి. వారంలో 2 రోజులు సిటీ, 2 రోజులు రూరల్ ప్రాంతాల్లోఉచితవైద్యశిబిరాలునిర్వహిస్తుండగా,నారాయణ నేత్ర జ్యోతి ద్వారా ఇప్పటివరకు 11,800 మందికి కంటి పరీక్షలు చేసి, 6,900మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. చూపు కోల్పోయే ప్రమాదంలో ఉన్న 175 మందికి నారాయణ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి దృష్టిని ప్రసాదించడమే కాకుండా, నారాయణ దంత సురక్ష ద్వారా 7800 మందికి ఉచితంగా దంత వైద్య సేవలు అందించారు. ఈ సేవా యజ్ఞంలో భాగంగా 8వ డివిజన్, స్టోన్ హౌస్ పేట ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థుల చదువు, కంటి మరియు దంత ఆరోగ్య సమస్యల గురించి ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి నారాయణ గారు ఒక ఎమ్మెల్యేగా అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజలు, పిల్లల ఆరోగ్య రక్షణను బాధ్యతగా తీసుకుని కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులకు ఎలాంటి కంటి లేదా దంత ఆరోగ్య సమస్యలు ఉన్నా మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఉచితంగా శస్త్రచికిత్సలు, వైద్య సదుపాయాలు కల్పిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సతీష్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్, బిఎల్సి మల్లికార్జునరావు, సెక్రటరీలు అమర్ ,అజయ్ స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తకోటి...

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026





మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు ఆదివారం వేలాది మంది భక్తులు బారులు తీరి పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. ఎండల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా వేడిమి నుంచి కాపాడేందుకు క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు.

## దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
## దేవత్ పల్లి గ్రామపంచాయ్యితీ ఉప సర్పంచ్ జక్కుల సత్యనారాయణ

ట్రై నెట్ న్యూస్। 23 ఆగస్టు 2026



దేవతపల్లి గ్రామంలో దోమల సమస్యను అరికట్టేందుకు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ జక్కుల సత్యనారాయణ అన్నారు.వర్షాల నేపథ్యంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం మురుగు కాలువల్లో పారిశుధ్య సమస్యలు ఏర్పడటం వల్ల దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.దోమల వల్ల డెంగ్యూ మలేరియా చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కొబ్బరి చిప్పలు పాత టైర్లు ఖాళీ డబ్బాలు ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.గ్రామంలోనిమురుగుకాలువలనుఎప్పటికప్పుడు శుభ్రం చేయడం నిల్వ నీటిని తొలగించడం అవసరమైన ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయడం ఫాగింగ్ నిర్వహించడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇస్తామని సత్యనారాయణ తెలిపారు ప్రజలు కూడా తమ పరిసరాల్లోపారిశుధ్యాన్నిపాటిస్తూగ్రామపంచాయతీచేపట్టేకార్యక్రమాల కుసహకరించాలనికోరారు.జ్వరం తలనొప్పి ఒళ్లు నొప్పులు నీరసం వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని దేవత్ పల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ జక్కుల సత్యనారాయణ స్పష్టం చేశారు.

## ఇరుముడి -- భావోద్వేగాల ముడితో ప్రేక్షకులను కట్టిపడేసిన చిత్రం
## తండ్రీ--కూతుళ్ల అనుబంధానికి హృదయాన్ని తాకే చిత్రరూపం

ట్రై నెట్ న్యూస్23వ ఆగస్టు 2026




మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం "ఇరుముడి" ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రవితేజకు ఇప్పటివరకు కనిపించిన మాస్ హీరో రూపానికి భిన్నమైన కోణాన్ని పరిచయం చేసింది. తండ్రీ--కూతుళ్ల అనుబంధం, ఆడపిల్లలపై సమాజంలో ఎదురవుతున్న సమస్యలు, కుటుంబ భావోద్వేగాలు, భక్తి నేపథ్యంలో సాగిన ఈ కథ ప్రేక్షకుల హృదయాలను తాకుతోంది.

"ఇరుముడి"లో రవితేజతో పాటు ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర, సాయి కుమార్, స్వసిక, రమేష్ ఇందిర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఆగస్టు 21న విడుదలైన ఈ చిత్రం దాదాపు రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో ప్రేక్షకులను భావోద్వేగ ప్రయాణంలోకి తీసుకెళ్తోంది.

**కథనం**

ఇది కేవలం ఒక సాధారణ మాస్ కథ కాదు. తన కూతురుపై అపారమైన ప్రేమ కలిగిన తండ్రి జీవితం చుట్టూ తిరిగే భావోద్వేగ కథ. ఒక తండ్రి తన కుమార్తెను ఎంత ప్రేమగా పెంచుకుంటాడు? ఆమె జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైతే ఆ తండ్రి ఎంత దూరం వెళ్తాడు? సమాజంలోని సమస్యల మధ్య తన కుటుంబాన్ని ఎలా కాపాడుకుంటాడు? అనే అంశాల చుట్టూ కథ నడుస్తుంది.

కథలో అయ్యప్ప స్వామి భక్తి, కుటుంబ బంధాలు, తండ్రి బాధ్యత, ఆడపిల్లల భద్రత వంటి అంశాలను దర్శకుడు కలిపి చూపించారు. మొదటి భాగం కొంత నెమ్మదిగా సాగినప్పటికీ పాత్రల పరిచయం, కుటుంబ బంధాలు, తండ్రీ--కూతుళ్ల అనుబంధాన్ని బలంగా చూపించేందుకు ఉపయోగపడింది. రెండో భాగంలో కథ వేగం పెరిగి భావోద్వేగాలు మరింత బలంగా ప్రేక్షకులను చేరుకుంటాయి. ముఖ్యంగా చివరి భాగంలో వచ్చే పరిణామాలు చిత్రానికి ప్రధాన బలం.

**రవితేజ నటన ప్రత్యేక ఆకర్షణ**

ఈ చిత్రంలో రవితేజ తన సాధారణ మాస్ హీరో శైలికి భిన్నంగా కనిపించారు. వేగవంతమైన సంభాషణలు, అతిశయోక్తి హాస్యం, భారీ పోరాట సన్నివేశాల కంటే ఒక బాధ్యతగల తండ్రి పాత్రకు ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. తన కూతురుపై ప్రేమ, ఆమెకు కష్టం వచ్చినప్పుడు కలిగే బాధ, కుటుంబాన్ని రక్షించాలనే ఆవేదన వంటి భావోద్వేగాలను రవితేజ ఎంతో సహజంగా పలికించారు.

ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో రవితేజ నటన ప్రేక్షకులను కంటతడి పెట్టించే స్థాయికి తీసుకెళుతుంది. ఇటీవల ఆయన నటించిన చిత్రాలతో పోలిస్తే "ఇరుముడి"లో నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న పాత్ర లభించిందని చెప్పవచ్చు. ఈ చిత్రంలో ఆయన మాస్ మహారాజా కంటే ముందు ఒక తండ్రిగా ప్రేక్షకులకు కనిపిస్తారు. విమర్శకుల సమీక్షల్లో కూడా రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పాత్రలో జీవించారని ప్రశంసలు లభించాయి.

బేబీ నక్షత్ర హృదయాన్ని తాకే నటన

ఈ చిత్రానికి మరో ప్రధాన బలం బేబీ నక్షత్ర. తండ్రీ--కూతుళ్ల అనుబంధాన్ని తెరపై సజీవంగా నిలబెట్టడంలో ఆమె నటన ఎంతో కీలక పాత్ర పోషించింది. చిన్నారి పాత్రలో సహజత్వం, అమాయకత్వం, భావోద్వేగాలను అద్భుతంగా ప్రదర్శించింది.

రవితేజ--బేబీ నక్షత్ర మధ్య వచ్చే సన్నివేశాలు చిత్రానికి ప్రాణం పోశాయి. వారి మధ్య ఉన్న బంధాన్ని ప్రేక్షకులు తమ కుటుంబ జీవితంతో పోల్చుకునేలా చిత్రీకరించారు. ముఖ్యంగా ఆడపిల్లల తండ్రులకు ఈ భావోద్వేగ సన్నివేశాలు మరింతగా హృదయాన్ని తాకే అవకాశం ఉంది.

**ప్రియా భవానీ శంకర్ మరియు ఇతరుల పాత్రలు**

ప్రియా భవానీ శంకర్ తన పాత్ర పరిధిలో చక్కగా నటించారు. కథకు అవసరమైన భావోద్వేగాలను తెరపైకి తీసుకురావడంలో ఆమె పాత్ర సహాయపడింది. సాయి కుమార్ వంటి అనుభవజ్ఞుడైన నటుడు తనదైన నటనతో కథకు బలం చేకూర్చారు. ఇతర పాత్రధారులు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు.

ప్రతినాయక పాత్రలు, సహాయక పాత్రలు కథలో ఉత్కంఠను పెంచేందుకు ఉపయోగపడ్డాయి. అయితే కొన్ని పాత్రలకు మరింత లోతైన నేపథ్యం ఇచ్చి ఉంటే కథ మరింత ప్రభావవంతంగా ఉండేదనే అభిప్రాయం కలుగుతుంది.

**దర్శకుడు శివ నిర్వాణ ప్రయత్నం**

శివ నిర్వాణ ఈసారి సాధారణ ప్రేమకథ లేదా వాణిజ్య మాస్ చిత్రానికి భిన్నంగా ఒక గంభీరమైన కుటుంబ కథను ఎంచుకున్నారు. తండ్రీ--కూతుళ్ల బంధాన్ని ప్రధానంగా తీసుకుని దానికి సామాజిక సందేశాన్ని జోడించడం ఆయన ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

అయితే కొన్ని చోట్ల కథనం నెమ్మదిగా సాగుతుంది. మొదటి భాగంలో కొంత కుదింపు చేసి ఉంటే సినిమా మరింత వేగంగా అనిపించేది. అయినప్పటికీ రెండో భాగంలో భావోద్వేగాలు, ఉత్కంఠ, కొన్ని మలుపులతో దర్శకుడు ప్రేక్షకుల ఆసక్తిని నిలబెట్టారు. చిత్రంలోని చివరి నలభై నిమిషాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయని దర్శకుడు విడుదలకు ముందు చెప్పగా, ఆ భావోద్వేగ తీవ్రతే చిత్రానికి ప్రధాన బలంగా మారింది.

**సంగీతం, నేపథ్య సంగీతం, సాంకేతికత**

జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన సంగీతం చిత్రానికి మరో ఆకర్షణ. పాటలు కథకు అడ్డంకిగా కాకుండా భావోద్వేగాలను పెంచే విధంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం ముఖ్యమైన సన్నివేశాల్లో కథకు మంచి బలం ఇచ్చింది. ముఖ్యంగా భావోద్వేగ, ఉత్కంఠభరిత సన్నివేశాల్లో సంగీతం ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్తుంది.

విష్ణు శర్మ ఛాయాగ్రహణం సహజమైన వాతావరణాన్ని అందంగా చూపించింది. గ్రామీణ నేపథ్యం, భక్తి వాతావరణం, కుటుంబ సన్నివేశాలను తెరపై ఆకర్షణీయంగా ఆవిష్కరించారు. ప్రవీణ్ పూడి కూర్పు కొన్ని చోట్ల మరింత వేగంగా ఉండి ఉంటే నిడివి ప్రభావం తగ్గేదేమో అనిపిస్తుంది.

చివరగా

"ఇరుముడి" ఒక సాధారణ మాస్ చిత్రం కోసం వెళ్లే ప్రేక్షకులకు కాస్త భిన్నమైన అనుభూతిని ఇస్తుంది. ఇందులో భావోద్వేగాలే ప్రధాన ఆయుధం. తండ్రీ--కూతుళ్ల ప్రేమను హృదయానికి హత్తుకునేలా చూపించడంతో పాటు సమాజానికి అవసరమైన కొన్ని ప్రశ్నలను కూడా ఈ చిత్రం లేవనెత్తుతుంది. రవితేజ అభిమానులు ఆయనను కొత్త కోణంలో చూడవచ్చు. కుటుంబ ప్రేక్షకులు, ముఖ్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ చిత్రంలోని భావోద్వేగాలతో అనుసంధానమయ్యే అవకాశం ఉంది. కొంత నెమ్మదైన కథనం ఉన్నప్పటికీ రెండో భాగం, నటీనటుల ప్రదర్శన, భావోద్వేగ సన్నివేశాలు ఆ లోపాలను కొంతవరకు అధిగమించాయి.

మొత్తానికి "ఇరుముడి" తండ్రీ--కూతుళ్ల అనుబంధాన్ని ప్రధానంగా తీసుకుని, భక్తి, కుటుంబ భావోద్వేగాలు, సామాజిక సందేశాన్ని కలిపిన హృదయాన్ని తాకే చిత్రం. రవితేజకు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చే ప్రయత్నంగా, ప్రేక్షకులకు భావోద్వేగ అనుభూతిని అందించే కుటుంబ చిత్రంగా "ఇరుముడి" నిలుస్తుంది.

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

## ధైర్యానికి, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహానేత

త్రై నెట్ న్యూస్ -- 23 ఆగస్టు 2026

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. న్యాయవాదిగా అపారమైన పేరు సంపాదించిన ఆయన, దేశ స్వాతంత్ర్యం కోసం తన సంపదను, వృత్తిని, సుఖసౌకర్యాలను సైతం త్యాగం చేసి ప్రజా సేవకు అంకితమయ్యారు. బ్రిటిష్ పాలకుల ఎదుట గుండెను చూపించి నిలిచిన అపూర్వ ధైర్యసాహసానికి గుర్తుగా ఆయనకు "ఆంధ్రకేసరి" అనే బిరుదు లభించింది.ప్రకాశం పంతులు 1872 ఆగస్టు 23న ఆంధ్రప్రదేశ్‌లోని వినోదరాయునిపాలెంలో జన్మించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన తన ప్రతిభ, పట్టుదల, కష్టపడి పనిచేసే స్వభావంతో ఉన్నత స్థానాలకు ఎదిగారు. చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి చూపిన ఆయన అనంతరం న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. న్యాయవాదిగా మద్రాసులో విశేష ఖ్యాతిని సంపాదించారు. ఆర్థికంగా ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ, దేశ పరిస్థితులు ఆయనను ప్రజా సేవ వైపు నడిపించాయి.

భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం ఉధృతమవుతున్న సమయంలో మహాత్మా గాంధీ పిలుపుతో ప్రకాశం పంతులు రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. దేశం బానిసత్వంలో ఉన్న సమయంలో వ్యక్తిగత సంపద, పదవులు, సౌకర్యాల కంటే దేశ స్వాతంత్ర్యమే ముఖ్యమని ఆయన భావించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు.

ప్రకాశం పంతులుగారి జీవితంలో అత్యంత గుర్తుండిపోయే సంఘటన మద్రాసులో జరిగిన నిరసన సమయంలో చోటుచేసుకుంది. బ్రిటిష్ పోలీసులు కాల్పులకు సిద్ధమవుతున్న సందర్భంలో ఆయన వెనక్కి తగ్గకుండా తన ఛాతీని చూపిస్తూ ధైర్యంగా నిలబడ్డారు. "కాల్చండి" అన్నట్లుగా బ్రిటిష్ అధికారులను సవాలు చేసిన ఆ సాహసం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర



వేసింది. ఈ అపూర్వ ధైర్యానికి ఆయనకు "ఆంధ్రకేసరి" అనే బిరుదు లభించింది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ప్రకాశం పంతులు ప్రజా జీవితానికి దూరం కాలేదు. ప్రజాసేవే తన జీవిత ధ్యేయమని భావించి రాజకీయాల్లో కొనసాగారు. మద్రాసు ప్రెసిడెన్సీకి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన, అనంతరం ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పరిపాలనలో నిజాయితీ, ప్రజా ప్రయోజనం, నిర్భయ నిర్ణయాలకు ఆయన ప్రాధాన్యం ఇచ్చారు.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం కోసం జరిగిన ఉద్యమంలో కూడా ఆయన పాత్ర ఎంతో విశిష్టమైనది. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఆకాంక్షకు ఆయన బలమైన మద్దతు ఇచ్చారు. భాష, సంస్కృతి, ప్రాంతీయ అభివృద్ధి ఆధారంగా ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సిన అవసరాన్ని ఆయన ఎప్పటికప్పుడు నొక్కిచెప్పారు.ప్రకాశం పంతులుగారి రాజకీయ జీవితం పదవుల కోసం సాగలేదు. ప్రజల కోసం, సమాజం కోసం, దేశం కోసం పనిచేయాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగారు. రాజకీయాల్లో విభేదాలు వచ్చినప్పటికీ తన సిద్ధాంతాలను వదులుకోలేదు. ప్రజా జీవితంలో నైతిక విలువలు, నిజాయితీ, ధైర్యం ఎంత ముఖ్యమో తన ఆచరణ ద్వారా చూపించారు.

నేటి తరానికి ప్రకాశం పంతులుగారి జీవితం ఒక గొప్ప సందేశం. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడం మాత్రమే కాకుండా, అధికారానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు కూడా నిజం కోసం పోరాడే ధైర్యం ఉండాలని ఆయన జీవితం చెబుతోంది. దేశం కోసం త్యాగం చేయడం, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించడం, అన్యాయాన్ని ఎదిరించడం వంటి విలువలు ప్రతి ఒక్కరూ అలవరచుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రకాశం పంతులుగారి వంటి నాయకుల ఆలోచనలు మరింత అవసరం. రాజకీయాలు వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా ప్రజా సంక్షేమానికి వేదిక కావాలని ఆయన విశ్వసించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే కేంద్రబిందువులు అనే భావనతో ఆయన పనిచేశారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడటం నిజమైన నాయకత్వమని ఆయన నిరూపించారు.

ఆంధ్రకేసరి జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకోవడం కేవలం ఒక కార్యక్రమంగా మిగలకూడదు. ఆయన చూపిన ధైర్యం, నిజాయితీ, దేశభక్తి, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి యువత జీవితంలో ఆచరణలో పెట్టాలి. సమాజంలో అన్యాయం కనిపించినప్పుడు ప్రశ్నించే ధైర్యం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే మనసు, దేశం పట్ల బాధ్యత కలిగి ఉండే చైతన్యం పెంపొందించుకోవాలి.

టంగుటూరి ప్రకాశం పంతులు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పేరు తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, ప్రజా సేవకుడిగా ఆయన అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు. ఆయన ధైర్యం మనకు స్ఫూర్తి కావాలి, ఆయన దేశభక్తి మనకు మార్గదర్శకం కావాలి, ఆయన ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరిలోనూ నూతన చైతన్యాన్ని నింపాలి.

# మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్టు

**మద్యం రవాణా కుంభకోణం కేసులో ఈడీ కీలక చర్య**

త్రై నెట్ న్యూస్ -- 23 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం రేపిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. హైదరాబాద్ కొండాపూర్‌లో ఆయన నివాసం వద్ద ఈ అరెస్టు జరిగినట్లు తాజా సమాచారం వెల్లడిస్తోంది.

మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నిధుల మళ్లింపు, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మద్యం డిపోల నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా ఒప్పందాలకు సంబంధించినదిగా అధికారులు పేర్కొంటున్నారు.

ఈ వ్యవహారంలో టెండర్ విధానాన్ని కొందరికి అనుకూలంగా మార్చి, మధ్యవర్తి సంస్థలు మరియు ఉప కాంట్రాక్టుల ద్వారా నిధులను మళ్లించినట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈడీ ప్రకారం, టెండర్ ప్రక్రియలో కొన్ని సంస్థలు ప్రధాన కాంట్రాక్టర్లుగా కనిపించినప్పటికీ, వాస్తవ రవాణా కార్యకలాపాలు ఇతర సంస్థలు, స్థానిక కాంట్రాక్టర్ల ద్వారా నిర్వహించబడినట్లు అనుమానాలు ఉన్నాయి.

ఈ కేసులో ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.195.33 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసును ఈడీ దర్యాప్తు చేస్తోంది. మద్యం రవాణా టెండర్ నిబంధనలను మార్చడం ద్వారా ఎంపిక చేసిన సంస్థలకు ప్రయోజనం కల్పించారనే ఆరోపణలు దర్యాప్తులో ప్రధాన అంశంగా ఉన్నాయి.



కారుమూరి నాగేశ్వరరావు కుటుంబానికి చెందిన వ్యక్తులపై కూడా దర్యాప్తు సంస్థ గతంలో చర్యలు చేపట్టింది. ఆయన కుమారుడు కారుమూరి సునీల్ కుమార్‌ను ఈడీ జూన్‌లో అరెస్టు చేసింది. అంతకుముందు కేసులో ఇతర కీలక వ్యక్తులను కూడా అధికారులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్టు ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈడీ గతంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌కు సంబంధించిన ప్రాంగణాలతో పాటు ఇతర నిందితులకు సంబంధించిన ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో విలువైన వస్తువులు, నగదు, ఆస్తి పత్రాలు, అనుమానాస్పద ఒప్పందాలకు సంబంధించిన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఖరీదైన గడియారాలు, నగదు తదితరాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది.

ఈ కేసులో అక్రమంగా సంపాదించిన నిధులు వివిధ మార్గాల్లో మళ్లించబడి ఉండవచ్చన్న అనుమానంతో ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. కొంత మొత్తం నగదు లావాదేవీలు, బ్యాంకు లావాదేవీల ద్వారా సంబంధిత వ్యక్తులకు చేరిందని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలు దర్యాప్తులో ఉన్న అంశాలేనని, తుది నేర నిర్ధారణ న్యాయస్థానంలో జరగాల్సి ఉంటుందని గమనించాలి.

మాజీ మంత్రి తరఫు న్యాయవాదులు మాత్రం ఆయనపై వచ్చిన ఆరోపణలను ఖండించినట్లు కోర్టు రికార్డుల్లో నమోదైంది. రాజకీయ నేపథ్యం కారణంగా తనను కేసులో ఇరికించారని, మద్యం రవాణా టెండర్ల కేటాయింపులో తనకు ప్రత్యక్ష పాత్ర లేదని ఆయన తరఫు వాదనలు ఉన్నాయి. ఈ అంశాలపై న్యాయపరమైన విచారణ కొనసాగుతోంది.

మాజీ మంత్రి అరెస్టుతో ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం దర్యాప్తు మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. టెండర్లు ఎలా ఖరారయ్యాయి? ఉప కాంట్రాక్టులు ఎవరికి దక్కాయి? నిధులు ఏ మార్గాల్లో ప్రవహించాయి? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారిస్తున్నాయి.

ఈ కేసు రాజకీయంగా కూడా తీవ్ర చర్చకు దారితీస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం వ్యవహారాలపై ఇప్పటికే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి అరెస్టు నేపథ్యంలో ఈ రాజకీయ చర్చ మరింత ఉధృతమయ్యే అవకాశం ఉంది.అయితే న్యాయస్థానం తుది తీర్పు వెలువడే వరకు ఏ వ్యక్తినైనా దోషిగా నిర్ధారించడం సరికాదు. దర్యాప్తు సంస్థల ఆరోపణలు, సేకరించిన ఆధారాలు, నిందితుల వాదనలు, తదుపరి న్యాయపరమైన పరిణామాల ఆధారంగానే కేసు తుది దశకు చేరుతుంది.

కారుమూరి నాగేశ్వరరావు అరెస్టుతో ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో దర్యాప్తు ఎటువైపు సాగుతుంది? ఇంకా ఎవరెవరి పేర్లు వెలుగులోకి వస్తాయి? న్యాయస్థానాల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి? అన్నది ఇప్పుడు రాజకీయ, ప్రజా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు

త్రై నెట్ న్యూస్၊ 23 ఆగస్టు 2026

విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ నెల 24, 25 తేదీల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారి నిరాహార దీక్ష: బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వీరేందర్ గౌడ్

తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు ఈ నెల 24, 25 తేదీల్లో 48 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టనున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వీరేందర్ గౌడ్ వెల్లడించారు. రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ శ్రీమతి బండ కార్తీక రెడ్డి, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు శ్రీ గణేష్‌కుంధే, యువమోర్చా నాయకులుతదితర నాయకులు పాల్గొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వాల చెలగాటం:**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వీరేందర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాయని విమర్శించారు. ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో సుమారు 20 లక్షల మంది విద్యార్థుల చదువులు తీవ్ర సంక్షోభంలో పడ్డాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత చదువులు పూర్తి చేసుకున్నప్పటికీ సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోవడంతో ఉద్యోగ అవకాశాలను కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉధృతంగా యువమోర్చా పోరాటం -- 5 లక్షల మంది విద్యార్థుల సంతకాల సేకరణ:**

ఈ విద్యా సంక్షోభంపై స్పందించిన భారతీయ జనతా యువమోర్చా (దీజేవీ), రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, జిల్లాలోని విద్యా సంస్థలను సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇప్పటివరకు దాదాపు 5 లక్షల మంది విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ నిర్వహించి రాష్ట్ర నాయకత్వానికి అందజేయడం జరిగింది.

**పోలీసు ఆంక్షలు అప్రజాస్వామికం -- బీజేపీ కార్యాలయంలోనే నిరాహార దీక్ష:**

విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు ప్రజాస్వామ్యబద్ధంగా తలపెట్టిన నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించడం దారుణమని మండిపడ్డారు. గతంలో ఇందిరాపార్క్ లేదా ధర్నా చౌక్ వద్ద కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ గారు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు, దీక్షలు నిర్వహించారని గుర్తుచేశారు; ఇప్పుడు కూడా విద్యార్థుల సమస్యలపై దీక్ష చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని అనుమతి నిరాకరించడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్బంధాలు, ఆంక్షలకు బీజేపీ వెనకడుగు వేయబోదని, ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 24, 25 తేదీల్లో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఆవరణలోని పార్కింగ్ ప్రాంగణంలోనే రాంచందర్ రావు గారు నిరాహార దీక్ష చేపడతారని స్పష్టం చేశారు.

తెలంగాణ విద్యార్థి లోకానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామని వీరేందర్ గౌడ్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యల పరిష్కారానికి బీజేపీ పూర్తి స్థాయిలో పోరాడుతుందని పిలుపునిచ్చారు.

# భారతీయ తెలుగు సాహితీ సమాఖ్య

త్రై నెట్ న్యూస్၊ 23 ఆగస్టు 2026

ఈ రోజు మీటింగ్ హాల్, మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆఫీసు,ఫ్లోర్, రాఘవ రత్న టవర్స్ , చిరాగ్ అలి లేన్, అబిడ్స్, హైదరాబాద్, నందు సాహితీ మిత్రుల చర్చావేదిక జరిగింది.

ఈ చర్చా వేదికలో హైదరాబాద్ లోని సాహితీ సంస్థలు సుమారు 43 పాల్గొని, భారతీయ తెలుగు సాహితీ సమాఖ్య అను ఒక సంస్థ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత పై చర్చించుకున్నారు. గనుల శాఖ మాజీ డైరెక్టర్ డా.వి.డి.రాజగోపాల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ తరహాలో ప్రతి జిల్లాకొక సాహితీ చాప్టర్ ఏర్పాటు చేసి కేంద్ర సమాఖ్యతో అనుసంధానం చేసి, కార్యక్రమాలు చేపట్టడం వలన చాలా ప్రయోజనాలున్నాయని పి.పి.టి. ద్వార సవివరంగా తెలియజేశారు. దాదాపు అందరూ సుముఖత వ్యక్తం చేశారు..

ఈ చర్చావేదికలో ఈ క్రింద పేర్కొన్న ప్రముఖులు పాల్గొన్నారు.

పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, కళరత్న బిక్కికృష్ణ, నాళేశ్వరం శంకరంజల్ది విద్యాధర్‌రాజా వాసిరెడ్డిరామకృష్ణ చంద్రమౌళి, విజయరామరాజు డా రాధా కుసుమ,అధ్యక్షులు,ఎ.యల్.కృష్ణారెడ్డి, కోగంటి ఉషారాణి, వైరాగ్యం ప్రభాకర్,యం రామలక్ష్మి,మోటూరి నారాయణరావు, కుకట్లపల్లి పోలయ్య, పబదేసాబ్ ,అబ్దుల్ రషీద్మున్నగు,వారు పాల్గొన్నారు.

త్రై నెట్ న్యూస్၊ 23 ఆగస్టు 2026

**ఈ నెల 25 వ తేదీన బ్రహ్మకుమారీస్ చిక్కడపల్లి శాఖ నిర్వహణలో బాగ్లింగంపల్లి లోని డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కళాశాల లో, చిక్కడపల్లి లోని అరోరా డిగ్రీ కళాశాల లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని శాఖ ప్రతినిధి శ్రీ దేవి తెలిపారు రక్త దానం ప్రాణ దానం తో సమాన మని అధిక సంఖ్యలో రక్త దానం లో పాల్గొని తమ వంతు గా సామాజిక సేవ లో భాగస్వామ్యులు కావాలని ఆమె కోరారు వివరాలకు 9396523408 లో సంప్రదించవచ్చు**

# టీడీపీ శ్రేణుల మధ్య ఉత్సాహ భరితంగా సాగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం

త్రై నెట్ న్యూస్၊ 23 ఆగస్టు 2026

మాచర్ల పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం టీడీపీ శ్రేణుల మధ్య ఉత్సాహంగా కొనసాగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ఈ రెండేళ్ల పరిపాలన కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వారి సూచనలు, అభిప్రాయాలను వింటూ ముందుకు సాగారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు,ప్రభుత్వంచేపడుతున్నఅభివృద్ధికార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 11వ



వార్డులో టీడీపీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, కార్యకర్తలఉత్సాహం పార్టీకి మరింత బలాన్నిచ్చింది. ఈ కార్యక్రమంలో 11వ వార్డు .కృష్ణ బాలాజీ కాలనీ లో కూటమి నాయకులు చెన్నయ్య, మాజీ కాన్సిలర్ అంకాలమ్మ ,పూర్ణచంద్రరావు ,అంజి ,వల్లేపు భాస్కర్, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత



అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, బత్తుల చెన్న, మల్లెల శివ, తులసి నాయక్, ప్రవీణ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం ప్రజలతో మమేకంప్రజా సమస్యలపరిష్కారమేలక్ష్యం & అభివృద్ధే మా ధ్యేయం!

# వి ఎన్ సరళమ్మ, ఎన్ రామ సుబ్బారెడ్డి సేవా ట్రస్టు ద్వారా అన్నదానం, దుప్పట్లు పంపిణీ.

**- ప్రధాన గేటు నిర్మాణం కు భారీ విరాళం**
**- ట్రస్ట్ అధినేత వి యన్ విశ్వనాథరెడ్డి.**
**- ప్రధాన కార్యదర్శి వత్తలూరు చెన్నమరెడ్డి శివకుమార్ రెడ్డి**

త్రై నెట్ న్యూస్၊ 23 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ గ్రామ వాస్తవ్యులు వి ఎన్ సరళమ్మ, వి యన్ రామ సుబ్బారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వారి తనయుడు వి ఎన్ విశ్వనాథరెడ్డి మిత్రులు వత్తలూరు చెన్నమ రెడ్డి శివకుమార్ రెడ్డి, నాని రెడ్డి, శ్రీహరి , కాశిరెడ్డి, లు ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం సందర్శించి, అందరికీ దుప్పట్లు పంపిణీ చేసి భారీ అద్భుత అన్నదానం ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ ప్రధాన గేటు నిర్మాణం కొరకు భారీ విరాళం



అందజేసి వి.ఎన్ సరళమ్మ,వి. ఎన్ రామసుబ్బారెడ్డి, సేవా ట్రస్ట్ ఉండే విధంగా గేట్ నిర్మాణం చేయాలని భారీ విరాళాలు అందించారు

అందరి ఆకలి తీర్చి గోప్పా సేవా గుణం చాటుకున్నారు

## సంపాదకీయం.

# స్త్రీ ధర్మం -- పురుష ధర్మం

**సృష్టి ధర్మంలో ఎవరి బాధ్యతలు వారివి**

మనిషి జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా సృష్టి ధర్మాన్ని అర్థం చేసుకోవాలి. ఈ ప్రపంచంలో ప్రతి జీవికి ప్రకృతి కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలు, శక్తులు ఇచ్చింది. ప్రతి ఒక్కరి పాత్ర ఒకేలా ఉండదు. ఒకరికి ఉన్న శక్తి మరొకరికి ఉండకపోవచ్చు. అందులో గొప్పది ఎవరు? తక్కువ ఎవరు? అనే ప్రశ్నకు ప్రకృతి ఎప్పుడూ సమాధానం ఇవ్వలేదు. ఎందుకంటే సృష్టి మొత్తం పరస్పర ఆధారితమైన వ్యవస్థ.

**స్త్రీ, పురుషుల విషయంలో కూడా ఇదే సత్యం.**

స్త్రీకి ఒక ప్రత్యేకమైన శక్తి ఉంది. పురుషుడికి మరో ప్రత్యేకమైన శక్తి ఉంది. ఈ రెండూ కలిసినప్పుడే కుటుంబం ఏర్పడుతుంది. కుటుంబం ఏర్పడినప్పుడే సంతానం, తరతరాల కొనసాగింపు, సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. అందుకే స్త్రీ ధర్మం, పురుష ధర్మం అనే విషయాలను పోటీగా చూడకుండా, పరస్పర పూరకమైన బాధ్యతలుగా చూడాలి.

